# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 21, మార్చి 2025 | 16 పేజీలు





## మట్టపల్లి పుణ్యక్షేత్రం నుంచి సన్న బియ్యం పంపిణీ ప్రారంభం?

స్థానిక నాయకులు అధికారులతో సమాలోచనలు చేసిన మంత్రి ఉత్తమ్

సీఎం రేవంత్‌రెడ్డితో ప్రారంభించే అవకాశం...?

సాధ్యాసాధ్యాలపై జిల్లా ఉన్నతాధికారులుతో చర్చ



# చరిత్రలో నిలిచిపోయే.. బడ్జెట్

రోడ్లు, భవనాలు , సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 20**

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్ అని రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అందరికీ ప్రతిఫలాలు అందించే విధంగా బడ్జెట్లో ప్రయత్నించడం జరిగిందని తెలిపారు. బడ్జెట్లో ఇరిగేషన్ పెద్దపీటవేయగా, అందులో నల్గొండ జిల్లా ముందుందన్నారు. నల్గొండ జిల్లాలో ఈ రబిలో లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీని ద్వారా దాన్యం దిగుబడి పెరిగినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. బ్రాహ్మణ వెళ్లెములకు బడ్జెట్లో రెండింతలు నిధులు పెంచడం జరిగిందని, బ్రాహ్మణ వెల్దములలో నీళ్ల నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని, కాలువలు, ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు గాను 37 కోట్ల రూపాయలను విడుదల చేయడం

2వ పేజీలో..




# ఆశలు ఆవిరి

-తొలగని కన్నీళ్లు

-క్షేత్రస్థాయిలోకి వెళ్ళని అధికారులు

-బావురమంటున్న రైతు కుటుంబాలు

-ఆపన్నహస్తం కోసం అన్నదాతల ఎదురుచూపులు

**భువనగిరి, ప్రభాతవార్త :**

అన్నదాతలు ఆశలు తలకిందులు అయ్యాయి. జిల్లాలో ఎక్కడ చూసిన ఆశించిన స్థాయిలో సాగునీరు లేకపోవడంతో చేతికి అందే పంటలు బీటలు పారి ఎండిపోతున్న దృశ్యాలే దర్శనమిస్తున్నాయి. యాదాద్రి జిల్లాలోని గుండాల, మోత్కూరు, రాజాపేట, ఆత్మకూరు(ఎం), భువనగిరి, యాదగిరిగుట్ట, మోటకొండూరు తదితర మండలాల పరిధిలోని వ్యవసాయ రైతాంగం చిన్ననీటి వనరులపైనే ఆధారపడి జీవన పోరాటం సాగిస్తున్నారు. చెరువులు, కుంటలు నిండకపోవడమే కాకుండా భూగర్భ జలాలు పాతాళానికి పడిపోవడంతో చేతికి అందివచ్చే పంటలను వ్యవసాయ బావుల వద్ద జాగారాలు ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన పంటలు కళ్ళెదుటనే ఎండిపోతున్నాయి. గంపెడాశలతో సేద్యం చేసిన యాసంగి పంటలు కళ్ళెదుటనే పశువులను మేపుకోవాల్సిన దుస్థితి దాపురించడంతో యాదాద్రి జిల్లాలో కరువు రక్కసి వేటాడినట్లు కనిపిస్తుంది.



# కర్కశ కాంగ్రెస్ పాలనకు.. రోజులు దగ్గరపడ్డాయి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ప్రజాపక్షంగా మాట్లాడే పార్టీ గొంతు నొక్కుతున్నారు

తెలంగాణ బిడ్డలకు గులాబీ జెండా అండ

ప్రజల గుండెల నుండి పుట్టిన బిఆర్ఎస్

కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్న ప్రజలు

2 లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలనసాగిస్తున్న కర్కశ కాంగ్రెస్ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, పార్టీ నాయకులను విమర్శించడమే ధ్యేయంగా కాంగ్రెస్ పెట్టుకుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమయ్యారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక పోతున్నారు. ప్రజా సమస్యలు పట్టవు. పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వానికి సంబంధం లేదంటున్నారు. వ్యవసాయ బావులు బోర్ల కింద పంటలు ఎండితే తమకేమీ బాధ్యత అంటూ తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. ప్రజలు నమ్మి అధికారాన్ని కట్టబెడితే సమస్యలు పట్టించుకోకుండా కాలం గడుపుతున్నారు. తెలంగాణ ప్రజల గుండెల నుండి ఉద్భవించిన పార్టీ భారత రాష్ట్ర సమితి. తెలంగాణ ప్రజలంతా కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ బిడ్డలకు టిఆర్ఎస్ అండగా ఉంటుందని, ప్రజా పక్షాన నిలబడి పోరు సాగిస్తుందని గొంతు నొక్కాలని ప్రయత్నిస్తే సహించేది లేదని మాజీ మంత్రి, శాసనసభ్యులు, రాష్ట్ర భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.

## కర్కశ కాంగ్రెస్ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

(మొదటి పేజీ తరువాయి..)

సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందంటే అందుకు కారణం కేసీఆర్ అన్నారు. కెసిఆర్ ఉద్యమం చేపట్టకపోతే తెలంగాణ ప్రజలను ఐక్యం చేయకపోతే శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ ని విమర్శించే నైతిక అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. కాంగ్రెస్, బిజెపి రెండు ఒకటేనని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిజెపి వెనకేసుకొస్తుందని అవినీతి చేసిన పట్టనట్లుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. బడాబాయ్, చోటా భాయిగా వర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును గడగడలాడించిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. చిన్న వయసులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి ది వికృతమైన మనస్తత్వమని పేర్కొన్నారు. పర్సనాలిటీ పెంచుకుంటున్నారని అనుకున్నానే తప్ప పర్సంటేజీలు పెంచుతారని ఊహించలేదన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడం జాక్పాట్ తగిలిందన్నారు. పార్టీ ఢిల్లీ పెద్దలకు మూటలు పంపిస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఒకవైపు పార్టీ ఢిల్లీ పెద్దలు మరోవైపు బిజెపి నేతలు ముఖ్యమంత్రి కి అండగా నిలబడి కొండంత ధైర్యాన్ని ఇస్తున్నారన్నారు. 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని అర్హులందరికీ అందలేదన్నారు. కర్కశ కాంగ్రెస్ పాలనకు సాధ్యమైనంత తొందరలో చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారన్నారు. సూర్యాపేట జిల్లా స్థాయి సమావేశాన్ని చూస్తే రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు ఎంత అసంతృప్తి ఏర్పడిందో అర్థమవుతుందన్నారు. బిజెపి, కాంగ్రెస్ కు కాలరాత్రులు చూపిస్తున్న పార్టీ భారత రాష్ట్ర సమితి అన్నారు. కార్యకర్తలు నాయకులు కేసుల పాలవుతున్నప్పటికీ పార్టీలోనే ఉంటూ పోరాట పటిమ ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్నారు అన్నారు. పోరు సాగిస్తున్న పార్టీ శ్రేణులకు గులాబీ జెండా అండగా ఉంటుందని అధైర్య పడవద్దని మంచి రోజులు పార్టీకి రానున్నట్లు కేటీఆర్ అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో శాసనసభ ఎన్నికల్లో 11 ఎమ్మెల్యే స్థానాల్లో, రెండు ఎంపీ స్థానాల్లో భారత రాష్ట్ర సమితి ఓటమిపాలైనప్పటికీ అధైర్య పడకుండా పార్టీ శ్రేణులు పార్టీని అంటిపెట్టుకొని పనిచేయటం వారి ధైర్యానికి సూచిక అన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అధైర్య పడవద్దు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ఆనవాళ్లు చెరపలేరు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వము తెలుగుజాతి అస్తిత్వాన్ని కాపాడిందన్నారు. ఉద్యమ పార్టీగా రూపాంతరం చెంది విశ్వవ్యాప్తంగా వ్యాపించి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను నిలిపిన ఘనత భారత రాష్ట్ర సమితికి దక్కుతుందన్నారు దక్కుతుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పోరాటాల కిల్లాగా పేర్కొని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన జిల్లా సూర్యాపేట అన్నారు. పోరాటాల చరిత్ర కలిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా లో తిరిగి పార్టీ ఆదిపత్యం కొనసాగుతుందని ప్రజలంతా భారత రాష్ట్ర సమితి నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ప్రాజెక్టుల కింద వరి పంటలు ఎండిపోతే ప్రభుత్వం బాధ్యత అని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పేర్కొనటం విడ్డూరంగా ఉందన్నారు. వ్యవసాయ బావులు బోర్ల కింద పంటలు ఎండిపోతే ప్రభుత్వానికి బాధ్యత ఉండదని పేర్కొనటం బాధ్యత రాహిత్యానికి నిదర్శనం అన్నారు. పంటలు ఎండిపోతుంటే పట్టించుకోని ప్రభుత్వం నీటిని పొదుపు చేసుకునే ఆలోచన లేని విధానాలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారంపై ప్రభుత్వము దృష్టి సారించాలన్నారు. ఎండుతున్న పంటలను కాపాడే ప్రయత్నం చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. నీటిని పొదుపు చేసే అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. మూడు మెడికల్ కాలేజీలు మంజూరు చేయించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు భారత రాష్ట్ర సమితి నాయకులపై విష ప్రచారం నిర్వహించి అధికారాన్ని కాంగ్రెస్ చేజిక్కించుకుందన్నారు. కుటుంబ పాలన అని దొరల పాలన అని రకరకాల విష ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేపట్టి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రోజురోజుకు కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలకు అసంతృప్తి పెరుగుతుందని కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. అకారణంగా సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ ప్రజాస్వామ్యంలో సమస్యలపై మాట్లాడే హక్కు శాసనసభ్యులకు ఉందని, కావాలని కాంగ్రెస్ రాద్ధాంతాన్ని సృష్టించి జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం అన్యాయం అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు త్వరలో ప్రారంభించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఆధిక్యతను నిలుపుతామన్నారు. కొత్త జిల్లాలను, మండలాలను ఏర్పాటు చేసిన ఘనత భారత రాష్ట్ర సమితి అన్నారు. అదేవిధంగా తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఎన్నో అభివృద్ధి పనులు చేపడితే విస్మరించి విమర్శలు చేయటము అధికార పార్టీకి తగదు అన్నారు. సూర్యాపేటకు వచ్చిన కేటీఆర్ కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేశారు. భారీ ఎత్తున కార్యకర్తలను తరలించారు. కేటీఆర్ రాక పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్నినింపింది. ఈ కార్యక్రమంలో సూర్యపేట ఎమ్మెల్యే గుంటకల్ జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్ బొల్ల మల్లయ్య యాదవ్ కంచర్ల భూపాల్ రెడ్డి నోముల భగత్, బడుగుల లింగయ్య యాదవ్ నరసింహారెడ్డి గుజ్జా దీపిక యుగంధర్ పెరుమళ్ళ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి పుణ్యక్షేత్రం నుంచి సన్న బియ్యం పంపిణీ ప్రారంభం?

హుజూర్‌గర్ (గరిడేపల్లి), మార్చి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు సిద్ధపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజూర్నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లి పుణ్యక్షేత్రము నుంచి ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం రాష్ట్ర జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి మట్టపల్లి ని సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఇక్కడ నుంచి లాంచనంగా ప్రారంభిస్తే ఎలా ఉంటుంది అనే విషయంపై మంత్రి ఉత్తం అధికారులు స్థానిక నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అయినప్పటికీ ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గంలో పర్యటించలేదు. ఇప్పుడు సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవం కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని



నియోజకవర్గానికి ఆహ్వానిస్తే సాధ్యసాధ్యాలు ఎలా ఉంటాయి అనే విషయంపై ఆయన ఆరా తీశారు. సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఉగాది పండుగ రోజున ఏర్పాటు చేయాలని ఒకవేల ఆ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమయాన్ని కేటాయిస్తే అదే రోజు ఈ పుణ్యక్షేత్రంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహిస్తే ఎలా ఉంటుంది అనేదానిపై ఆలయ అర్చకలతో చర్చించారు. దీనిలో భాగంగా హెలిపాడ్ స్థలాన్ని, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తే ప్రాంతాన్ని బహిరంగ సభను నిర్వహించటానికి అవసరమైన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కానప్పటికీ ప్రతిష్టాత్మకమైన ఈ సన్న బియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హుజూర్నగర్ నియోజకవర్గం నుంచి ప్రారంభించేందుకు దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులకు నాయకులకు నిర్వహించిన సమావేశంలో ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన పై రెండు మూడు రోజుల్లో స్పష్టమైన సమాచారం వస్తుందని దానికి అనుగుణంగా ఉన్నతాధికారులు స్థానిక నాయకులు సాధ్యసాద్యాలపై పూర్తి సమాచారాన్ని తనకు అందించాలని కోరారు. అనంతరం హుజూర్నగర్ పట్టణంలోని క్యాంప్ ఆఫీసులో కొద్దిసేపు గడిపి హైదరాబాదుకు తరలి వెళ్లారు. మంత్రి ఉత్తమ్ వెంట సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మల్టిజోన్ 2 రేంజ్ ఐజి సత్యనారాయణ, అదనపు జిల్లా కలెక్టర్ పి రాంబాబు, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు ఉన్నారు.

## చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి..)

జరిగిందని, డిసెంబర్ నాటికి లక్ష ఎకరాలకు నీరివ్వాలన్న లక్ష్యాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎస్ఎల్ బి సీలో ప్రమాదం జరిగి 8 మంది చనిపోవడం బాధాకరమని అన్నారు. పాఠశాల విద్యలో భాగంగా 11 వేల కోట్ల రూపాయలతో 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలు ఒక్కొక్కటి 200 కోట్లతో నిర్మిస్తున్నామని, ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలకు 6 నుండి 12వ తరగతి వరకు ఉచిత విద్యను అందించడం జరుగుతుందని, ధనవంతుల పిల్లలు చదువుకున్నట్లుగానే ఈ పాఠశాలల్లో పిల్లలు చదువుకోవచ్చని స్పష్టం చేశారు. వృత్తి విద్య, ఉపాధి అవకాశాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏటీసీలను మంజూరు చేయడం జరిగిందని, నల్గొండ లో 75 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏటిసిలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలలో భాగంగా స్కిల్ యూనివర్సిటీ, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి బడ్జెట్లో భాగంగా 5900 కోట్లతో 12,000 కిలోమీటర్ల రోడ్లకు వచ్చేనెల 2న టెండర్లు పిలువనున్నామని తెలిపారు. నూతన హైకోర్టు భవనాన్ని, 2700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్మించనున్నామని చెప్పారు. రుణమాఫీ కింద నల్గొండ జిల్లాలో 2400 కోట్లు మాఫీ చేయడం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ, కాళేశ్వరం కృంగిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. బడ్జెట్లో ప్రస్తావించని అంశాలను సైతం తమ ప్రభుత్వం చేపడుతుందని, జిల్లాను అన్ని రంగాలలో మరింత ముందుకు తీసుకెళ్తామని, ఎస్ ఎల్ బి సి ని పూర్తి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం జిల్లాలో 973 ఇండ్లు కట్టినప్పటికీ ఏ ఒక్క గృహ ప్రవేశం చేయలేదని, కానీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ వేసవిలో ఒక ఎకరం పంట ఎండిపోకుండా రబి పంటలకు సాగునీరూ అందిస్తున్నామని, అలాగే తాగునీటికీ, విద్యుత్తు ఇబ్బందులేకుండా ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఉన్నారు

# ఆశలు ఆవిరే..

(మొదటి పేజీ తరువాయి..)





కనీసం మూగజీవాలకు దప్పిన తీర్చుకోవడానికి చిన్ననీటి వనరులు సాగునీటి వనరులు అడుగంటి పోవడంతో మూగరోధన అరణ్యరోధనగా మారింది. మూగజీవాలను కాపాడుకోవడానికి పాడి రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రధానంగా గుండాల, రాజాపేట, యాదగిరిగుట్ట మండలాల పరిధిలోని అనేక గ్రామాల రైతులు భూగర్భజలాలు లేక బోరుబావులు ఎండిపోవడంతో గత్యంతరం లేక పశువులను మేపుకుంటున్నారు. కాగా ... నవాబుపేట రిజర్వాయర్ సాగునీటిని నమ్ముకుని సేద్యం చేసుకున్న గుండాల మండల రైతుల ఆశలు అడియాశలుగానే మిగిలిపోయాయి. కాలువల పారకపోవడంతో జలాశయాలు పాతాళానికి పడిపోయి పచ్చని పంట పొలాలు నీళ్ళు లేక నోర్లు తెరిచాయి. ఇంతటి అగమ్యగోచరం నడుమ కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలకు బాసటగా నిలవాల్సిన అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో ఎండిపోతున్న పంటలను అంచనా వేయడానికి సాహసం చేయలేకపోతున్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో కొట్టుమిట్టాడుతున్నా కరువు రక్కసి నుంచి అన్నదాతలను గట్టెక్కించడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందని జిల్లా వ్యవసాయ రైతాంగం గంపెడాశలు పెట్టుకుంటున్నారు.

# పిఏపల్లిలో పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



**పెద్ద అడిశర్లపల్లి, మార్చి 20 ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ఈనెల 21 నుంచి వచ్చేనెల 4 వరకు జరగనున్నాయి. పీఏపల్లి మండలంలో సోమవారం నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మండల విద్యాధికారులు ఎ.వెంకటయ్య, సముద్రాల శ్రీనివాసులు గురువారం నాడు విలేకరుల సమావేశంలో వెల్లడించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి పీఏ పల్లి, గుడిపల్లి మండలాలలో మొత్తం విద్యార్థులు 315 మంది హాజరుకానున్నారు, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 170 మంది విద్యార్థులు మోడల్ స్కూల్ పాఠశాలలో 145 విద్యార్థులను కేటాయించినట్లు వారు తెలిపారు, ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి, విద్యార్థులు తప్పనిసరిగా పాటించ వలసినటువంటి జాగ్రత్తలు హాల్ టిక్కెట్లు పరీక్ష సామాగ్రిలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు, విద్యార్థులు పరీక్ష సమయానికి అర్థగంట ముందు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలని వారు తెలియజేశారు, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలను ప్రశాంతంగా రాసి ఉన్నత స్థానాలకు వెళ్లాలని వారు అన్నారు, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు, పరీక్ష కేంద్రాల చుట్టూ పోలీసులు 163 బి.ఎన్.యస్.యస్(144) సెక్షన్ లు అమలులో ఉంటుందని తెలిపారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: ఎంఈఓ

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 20:**



నేటి నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు హాలియాలోని సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అనుమల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి తెలిపారు. గురువారం హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్ విజిలెటర్లతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ హాలియాలో మొత్తం నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 210, నిర్మల ఉన్నత పాఠశాలలో 209, సెంట్ జాన్స్ కేరళ మోడల్ స్కూల్లో 118, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 162 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్స్ లను మూసివేయాలని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ తో పరీక్ష సమయానికి చేరుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష హాల్ లోకి సెల్ ఫోన్ , ట్యాబ్ బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్ లాంటివి తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## గ్రామ పోలీస్ అధికారుల నియామకం

**కట్టంగూర్, మార్చి 20, ప్రభాతవార్త**



ప్రజలతో పోలీసులను మమేకం చేయడంతో పాటు పకడ్బందీగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు గ్రామ పోలీసు అధికారులను నియమించినట్లు కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ తెలిపారు. గ్రామాల వారీగా పోలీసు అధికారుల వివరాలను వెల్లడించారు. కట్టంగూరు గ్రామ పోలీస్ అధికారిగా బండారు సతీష్ కుమార్ గౌడ్, ఐటిపాములకు మునాస సత్యనారాయణ, రామచంద్రాపురంనకు ఆర్. నాగరాజు, భాస్కర్లబాయికి బి. నవీన్, చెరువు అన్నారానికి షేక్ రఫీ, బోల్లేపల్లికి బి. వెంకటేశ్వర్లు నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా కురుమర్తికి ఏ.శంకర్, గార్లబాయిగూడానికి జునైదు అహ్మద్, మల్లారానికి కే.గౌతమి, కలిమేరకు జి.అనూష, మునుకుంట్లకు వై. రామలింగయ్య, పరడకు కె. వెంకన్న, ఈదులూరు దుర్గాప్రసాద్, పందెనపల్లికి కే.మల్లేష్, నారగూడెం, నల్లకుంట బోళ్లకు బి.సత్యనారాయణ,, ముత్యాలమ్మ గూడానికి ఏఎస్ఐ అఫ్జల్ అలీ, పిట్టంపల్లికి బి. నవీన్, పామన గుండ్లకు జి.శంకర్, దుగునెల్లికి ఉమా, ఎరసానిగూడెంనకు ఏ. శంకర్, ఇస్మాయిల్ పల్లికి జి. శంకర్ లను గ్రామ పోలీసు అధికారులుగా నియమించినట్లు చెప్పారు. గ్రామ పోలీసు అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లను అన్ని గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు గ్రామ పోలీసు అధికారులకు సహకరించాలని కోరారు.

## ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ కానిస్టేబుల్ నియామకం

**కట్టంగూర్, మార్చి 20, ప్రభాతవార్త**



నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచన మేరకు, గురువారం రోజు కట్టంగూర్ గ్రామం నుండి జాతీయ రహదారి 65 ప్రధాన రహదారి వద్ద వాహనాల రాకపోకలను నిర్వహించడానికి ఒక ట్రాఫిక్ పోలీసు కానిస్టేబుల్ను నియమించినట్లు కట్టంగూర్ ఎస్ఐ ఎం.రవీందర్ వెల్లడించారు.

## పెద్దవూరలో లో పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**పెద్దవూర మార్చి 20 ప్రభాతవార్త**

పెద్దవూర మండలంలో శుక్రవారం నుంచి నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పెద్దవూర ఎం ఈవో తరిరాము తెలిపారు. మండలం లో మొత్తం 698 మంది విద్యార్థులకు గాను నాలుగు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. గవర్నమెంట్ హై స్కూల్ కాలనీ 117 మంది విద్యార్థులు, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కాలనీ 200 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర 240 మంది విద్యార్థులు, శాంతినికేతన్ ఉన్నత పాఠశాల పెద్దవూర 140 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరు పరీక్షా సమయం కంటే ముందు కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి



**కట్టంగూర్, మార్చి 20, ప్రభాతవార్త** పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుని నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం ఎరసానిగూడెం, దుగినవెల్లి గ్రామాల్లో పొలంబాట కార్యక్రమంలో భాగంగా సాగునీరందక ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎకరానికి రూ.40 వేల పెట్టుబడి పెట్టి వరి సాగు చేశారని, తీరా చేతికొచ్చే సమయంలో సాగు నీరందక పంటలు ఎండిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఎండిపోయిన పంటలను అధికారులు పరిశీలించి నష్టాన్ని అంచనా వేయడంలో విఫలం చెందారని విమర్శించారు. ఎకరానికి రూ.30వేల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నీలం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, నాయకులు పాదూరి వెంకట్రెడ్డి, పులకరం శంకర్, పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ , గున్నాల నాగరాజు, బత్తిని నాగరాజు, గంజి ఆంజనేయులు, కొరివి నాగరాజు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**అడ్డగూడూరు, మార్చి 20 ప్రభాత వార్త:** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయాలైన సంఘటన గురువారం సాయంత్రం చిర్రగూడూర్ స్టేజి సమీపన చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన బెల్లం సోమయ్య వ్యవసాయ పనుల నిమిత్తంగా బావి వద్దకు వెళ్లి పనులు ముగించుకుని తిరిగి తన సైకిల్ పైన ఇంటికి వస్తున్నాడు. కోటమర్తి గ్రామస్తుడు సతీష్ ద్విచక్ర వాహనం వెనక నుండి సోమయ్య సైకిల్ ను ఢీకొట్టడంతో కాలు విరిగింది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతనిని సూర్యాపేట హాస్పిటల్ కు తరలించారు. ఈ సంఘటనపై ఎస్ఐ తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**పెద్దవూర మార్చి 20 ప్రభాతవార్త**

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం నాయన వాణి కుంట తండా కు చెందిన రామావత్ కృష్ణ శీ/నీ లోక్య, వయసు:36 సంవత్సరాలు అను అతను తమకు గ్రామ శివారులో ఉన్న తన వ్యవసాయ భూమిలో ఉన్న చేపల చెరువులో మోటర్ ద్వారా మీరు పెట్టడానికి ఉదయం అందాజా 05.30 గంటల సమయంలో వెళ్లి మోటారు ఆన్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంటు వైర్ అతనికి తగిలి కరెంటు షాక్ కొట్టి అక్కడికక్కడే పడిపోయి ఉన్నాడు. కొద్దిసేపటి తర్వాత గ్రామస్తులు వెళ్లి అతన్ని 108 అంబులెన్స్ లో నాగార్జునసాగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకొని పోగా డాక్టర్లు పరీక్షి ంచి చనిపోయినాడు అని చెప్పినారు..మృతుడికి ఒక కుమారుడు మరియు కుమార్తె సంతానం కలరు మృతుని భార్య రమావత్ జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రేషన్ బియ్యం దందా చేస్తే జైలుకే

.....మాచన రఘునందన్



**చింతపల్లి,20మార్చి,ప్రభాతవార్త:** రేషన్ బియ్యంతో ఎవరూ దందా చేసినా జైలుకు పంపడం ఖాయమని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తహసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చ రించారు. గురువారం చింతపల్లి మండలం కుర్మేడు,వింజమూరు గ్రామాలలోని చౌక దుకాణాలను, కిరాణాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ లబ్దిదారులవద్ద అత్యధిక ధరకు కొందరు వ్యక్తులు రేషన్బ్యిం అమ్ముతున్నారని,వారు ఎంతటి వారైనా జైలుకు పంపడం ఖామని హెచ్చరించారుర. ఆయా దుకాణావారికి రేషన్ బియ్యం కొనవద్దని హెచ్చరించారు. రేషన్బియ్యం అనుమానించదగ్గ స్టాక్ ఉన్న ఓ ఇంటికి తాళం వేశారు. గ్రామంలో ఎవరూ రేషన్ బియ్య అమ్మవద్దు,కొనవద్దు అని చాటింపు వేయించాలని గ్రామ కార్యదర్శులకు సూచించారు.

## మనోధైర్యంతో పరీక్షలు రాయాలి

...దూదిపాల రేఖ శ్రీధర్రెడ్డి



**కొండమల్లేపల్లి,20మార్చి,ప్రభాతవార్త:** పదవ తరగతి విద్యార్థులు మనోధైర్యంతో పరీక్షలు రాయాలని కొండమల్లేపల్లి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్రెడ్డి పదవతరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు గురువారం ఒక ప్రకటనలో సూచించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి పరీక్షలు రాయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం చదివి మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. లక్ష్యంతో చదివి జీవితంలో స్థిరపడటానికి పదవ తరగతి పునాది అన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం

## బీసీ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షనీయం

*అనంతగిరి మార్చి 20 ప్రభాత వార్త:*

ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ లో బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాడని కొనియాడారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆవర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, గునుకుల గోపాల్ రెడ్డి, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య భానోత్ బాబు నాయక్, ముత్తినేని కోటేశ్వరరావు, గుర్రం వెంకటరెడ్డి, బుర్ర నర్సిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ధారావత్ రామ, జ్ఞానేందర్ రెడ్డి, రవి నాయక్, ముక్క కాశి గౌడ్, రాఘవరెడ్డి, కిరణ్ రెడ్డి, రామారావు, మట్టపల్లి రామకోటయ్య, వేదాంతరావు, వేణు, నాగేంద్రబాబు, సాదే కోటేశ్వరరావు, బోడపూడి సత్యనారాయణ లక్షీ ్మనా రాయణ, మేకల శ్రీను వీరన్న, నాగార్జున, నరేష్, బాబూ, హాట్యా, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

*కోదాడ, మార్చి 20, ప్రభాతవార్త:*

కోదాడ పట్టణంలో నేటి నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు 11 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ గురువారం తెలిపారు. కోదాడ, అనంతగిరి మండలాలకు చెందిన 18 ప్రభుత్వ పాఠశాలలు, 27 ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 45 పాఠశాలలకు చెందిన 2084 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. కాగా ఇందులో 1286 మంది బాలురు 798 మంది బాలికలున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు 132 మంది ఇన్విజిలేటర్లను, 44 మంది చీఫ్, డిపార్ట్మెంటల్ ఆఫీర్లను అధికారులు నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్ సౌకర్యం, బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్య సంరక్షణకు ఒక ఏఎన్ఎం పరీక్షా కేంద్రంలో హెల్త్ కిట్టుతో సేవలందించనున్నట్టు తెలిపారు. పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఇతరులను అనుమతించకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేయనున్నట్టు తెలిపారు. పట్టణంలోని కోదాడ టాలెంట్ స్కూల్ (కె టి ఎస్) యొక్క అడ్రస్ భవాని నగర్ గా హాల్ టికెట్లో తప్పుగా ముద్రణ అయిందని, కోదాడ టాలెంట్ స్కూల్ (కే టి ఎస్) పాఠశాల విజయవాడ రోడ్డులో ఉంటుందని సంబంధిత విద్యార్థులు గమనించాలన్నారు.



పరీక్ష ఉదయం 9:30 నుండి 12.30 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ సమయంలో పట్టణంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని కోరారు. ఎటువంటి ప్రశ్న పత్ర లీకులకు ఆస్కారం లేకుండా ప్రశ్న పత్రం పైన క్యూఆర్ కోడ్ను అమలుపరుస్తున్నారని, ప్రశ్న పత్రాలను సీసీ కెమెరా నిఘా నీడలో తీయడము మరియు క్లోజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల క్షీరాభిషేకం



*నడిగూడెం, మార్చి 20 , ప్రభాతవార్త:*

మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యపడిందని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రమైన నడిగూడెంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీ రాభిషేకం చేశారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట ఫలితంగా విజయం సాధించినట్లు పేర్కొన్నారు. శాసనసభలో రిజర్వేషన్ బిల్లు ఆమోదించటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదులు, మిట్టగనుపుల మోషే, పందిటి నవీన్ కుమార్ డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు గురవయ్య అభిమన్యు అశోక్ కుమార్ ఏసుబాబు దున్న శ్రీనివాస్ పాతకోట్ల శ్రీను రాజు నరసింహారావు లక్షీ ్మనారాయణ కృష్ణ శ్యాం సైదులు ఉపేందర్ నాగరాజు శ్రీధర్ చరణ్ యశ్వంత్ తదితరులు

## కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం.



*కోదాడ, మార్చి 20, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు బీసీ నాయకులు, దళిత సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగల కలను కాంగ్రెస్ నెరవేర్చిందన్నారు. బీసీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల లక్షీ ్మనారాయణ రెడ్డి, ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు, కేఎల్ఎన్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, వైస్ చైర్మన్ బషీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, పాలూరి సత్యనారాయణ, ఆవు దొడ్డి ధన మూర్తి, చింతా బాబు, ఈదుల కృష్ణయ్య, పంది తిరపయ్య మాజీ కౌన్సిలర్లు తదితరులు




## పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు పంపిణీ

*మునగాల మార్చి 20 ప్రభాతవార్త*

పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు పంపిణీ ఎస్సై ప్రవీణ్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసూర్యాపేట చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జాటోతు డేవిడ్ రాజు ఆధ్వర్యంలో ట్రినిటీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ప్యాంట్లు, పేన్నులు ,జామెంట్రీ బాక్స్ లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు ఎక్కువ గా వాడటం ద్వారా సైబర్ నేరాలకు గురి కావాల్సి వస్తుందని, పదవ తరగతి వరకు ఫోన్లు అతిగా వాడకుండా అవసరము మేరకే వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఏ.ఎ.స్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 100, 1930 నెంబర్లను గుర్తుపెట్టుకొని అవసరమున్న సమయంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి విద్య పట్ల కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జానకీ వనజ, ముల్లంగి జాకబ్ రాజు డేవిడ్ రాజు, ప్రభాకర్ ,శేఖర్ పాల్గొన్నారు.

## పది పరీక్ష ఏర్పాట్లు పూర్తి

*మునగాల మార్చి 20 ప్రభాతవార్త*

పది పరీక్ష ఏర్పాట్లు పూర్తయినట్లు ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల నుండి 299 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజ్ఞా స్కూల్లో 155మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 144 మంది పరీక్ష రాయన్నట్లు చెప్పారు. ఈ పరీక్ష నిర్వహణలో ఇద్దరు చీఫ్ సూపర్డెంట్లు ఇద్దరు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు 22 మంది ఇన్విజిలేటర్లు పాల్గొన్నట్లు తెలిపారు. చీఫ్ సూపర్డెంట్లుగా శ్రీదేవి శరత్ బాబు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు గా శోభన్ బాబు ,వీరాచారి విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. సెంటర్ల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించనున్నామన్నారు. వేసవి దృష్ట్యా పరీక్ష రాసే విద్యార్థులు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

*నడిగూడెం, మార్చ్ 20, ప్రభాతవార్త:*

నేటి నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. నడిగూడెంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు పరీక్షా కేంద్రాల్లో 262 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇన్విజిలేటర్లను నియమించి గురువారం సమావేశాలు ఏర్పాటు చేసి పలు సూచనలు ఇచ్చారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. గంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. 9:35 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఆ తర్వాత అనుమతించరు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని పోలీస్ శాఖ అధికారులు ఆదేశించారు. పరీక్షా కేంద్రంలో మంచినీరు, విద్యుత్తు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారు. ఇన్విజిలేటర్ల సమావేశంలో చీఫ్ సూపర్డెంట్లు సుందరి శ్రీనివాస్, శ్రీనివాస్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ సత్యనారాయణ పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం.

*చిలుకూరు మార్చి 20 ప్రభాతవార్త*

చ్తిలుకూరు మండలంలో నేటి నుండి ఏప్రిల్ 4 వరకు జరుగు పదోవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి ఎం. గురవయ్య అన్నారు గురువారం ఎంఈఓ కార్యాలయంలో రెండు సెంటర్లకు సంబంధించి నా జీరేటర్లకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా పాఠశాలలో 2025 సంవత్సరం గాను పదవ తరగతి పరీక్షలు వ్రాసేందుకు చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో177 మంది విద్యార్థులు గ్లోబస్ స్కూల్లో 205 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు విద్యార్థులు భయం వీడి పరీక్షలు రాయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ చిలుకూరు సిఎస్ మోతిలాలు గ్లోబస్ స్కూలు సిఎస్ హరికిషన్ రావు డిఓ వెంకటేశ్వర్లు మధు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

*బీబీనగర్, మార్చి 20 ప్రభాతవార్త*

:గ్రామ పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు దాసరి పాండు, చిన్న అధ్యక్షులు బిందెల బిక్షం, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద కార్మికులను కలిసి ఈనెల 25న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జనవరి నెల నుండి ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని అన్నారు. పంచాయతీ కార్మికులకు మెడకు ఉరితాడు లా మారిన మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 25 లోగా పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే 26 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ



వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి, మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, మండల అధ్యక్షులు పాశం బాలయ్య, కార్యదర్శి మంద యాదగిరి, సుధాకర్, బాలరాజు, స్వామి, యాదగిరి, పల్లవి, నరసమ్మ, మైసమ్మ, లింగమ్మ తదితరులు ఉన్నారు.

# ఎయిమ్స్ లో ఆరోగ్య సంరక్షణపై సదస్సు

*బీబీనగర్, మార్చి 20 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఆరోగ్య సంరక్షణపై నిపుణులతో ఏర్పాటుచేసిన ఒకరోజు సదస్సును ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా ప్రారంభించారు. ఈ సదస్సులో నర్సింగ్ అధికారులు, ఫ్యాకల్టీ సభ్యులు, ఎమ్మెల్సీ నర్సింగ్ విద్యార్థులు పాల్గొనగా పలువురు వక్తలు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్స్ ప్రొఫెసర్ రాహుల్ నా రంగ్, డీన్ ఎగ్జామ్ ప్రొఫెసర్ జాన్ ఎన్. అశోక్, డాక్టర్ బిపిన్ వర్గీస్, డాక్టర్ అపర్ణ వర్మ, ప్రొఫెసర్ కే రేణుకా దేవి, ఎయిమ్స్ నర్సింగ్ కళాశాల



ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ. లత, సైకియాట్రి విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.సి మాలతేష్, ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం... ఓకే ఎన్నికతోనే అభివృద్ధి

*ఆత్మకూరు(ఎం) మార్చి 20 ప్రభాతవార్త:*

ఒకే దేశం ఒకే ఎన్నికతోనే దేశం అభివృద్ధి సాధిస్తుందని జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెన్నార్ గార్డెన్ లో నిర్వహించు కార్యక్రమానికి మండల కన్వీనర్ అంబుజ అంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి హాజరై మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ వ్యాయాన్ని తగ్గించడంతోపాటు దేశమంతా ఒకే విధానం అమలకు ఈ ప్రక్రియ తోడ్పడుతుందన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశాన్ని కార్యకర్తలంతా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలి ఇంద్రారెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల




కుమారస్వామి, బిజెపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చామకూర చిత్రలేఖ, బిజెపి కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బిజెపి మండల ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, చంద్రారెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సూదగాని శ్రీహరి, మండల యువమోర్చా అధ్యక్షులు ఫైళ్ల ప్రశాంత్, జిల్లా నాయకులు గుర్రం చైతన్య, పొడుగు వెంకటేష్, గజ్జల మధు, వీరస్వామి, పరకాల రాంబాబు, నర్సింగరావు, గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం

*మోత్కూరు,మార్చి20ప్రభాతవార్త :*

ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముగ్గు పోసి ప్రారంభించారు. గురువారం మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, తో కలసి ఎమ్మెల్యే చేతులమీదుగా ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణపు పనులు ప్రారంభించారు.కార్యక్రమం లో భాగంగా గ్రామం లో ఉన్నా చల్ల కవిత, కురుమేటి ధనమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పోశారు. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలైన లబ్ధిదారులందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తుందని ,వెంటనే నిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టి ఇళ్ల ను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ విజయ



సింగ్,పి ఎ సి ఎస్ చైర్మన్ పెలపూడి వెంకటేశ్వర్లు ,మండల ప్రత్యేక అధికారి యాదయ్య , ఎంపీడీవో బాలాజీ , గ్రామ ప్రత్యేక అధికారి , మండల అగ్రికల్చర్ అధికారి కీర్తి, తహసీల్దార్ రాంప్రసాద్ , ఎంపిఓ పైళ్ల జనార్దన్ రెడ్డి ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఏ పి ఓ కరుణాకర్, ఏపీఎం వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

## రాష్ట్ర పరిశీలకులు సిహెచ్ .రమణ కుమార్

*భువనగిరి మార్చి 20 ప్రభాతవార్త*

: విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని రాష్ట్ర పరిశీలకులు సిహెచ్ .రమణ కుమార్ అన్నారు. గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లాలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించి,ఆయా కేంద్రాలలో ఉన్న సీ.సీ.కెమెరాలు, తరగతి గదులు,సరిపడ ఫర్నిచర్ తదితర సౌకర్యాలు,ఏర్పాట్లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.పరీక్షా కేంద్రం పరిసరాలలో పరీక్ష రాసే విద్యార్థులు, సిబ్బంది తప్ప ఇతరులు వచ్చే అవకాశం లేకుండా చూడాలని సూచించారు.కొద్దిసేపు 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడి,ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి వత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.రాష్ట్ర పరిశీలకుల వెంట జిల్లా విద్యాశాఖాధికారి కె.సత్యనారాయణ , ఏ.సి.జి.ఈ.రఘురాంరెడ్డి ,భువనగిరి మండల విద్యాధికారి పీ.నాగవర్ధన్ రెడ్డి ,చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు పాల్గొన్నారు.






# కల్వర్టు కు మరమ్మత్తులు చేయాలి

*బీబీనగర్, మార్చి 20 ప్రభాతవార్త*




మండలంలోని వెంకిర్యాల గ్రామం నుండి రాఘవపురం వెళ్లే దారిలో మూసి కాలువ పై ఉన్న కల్వర్టు కు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా వెంకిర్యాలలో మూసి కాలువపై గుంతలమయమై ఉన్న కల్వర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మూసి కాలువపై ఉన్న కల్వర్టు గుంతల పడటంతో వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ద్విచక్ర వాహనాలు ఈ గుంతలో పడిపోయిదెబ్బలు తలుగుతున్నాయని గుర్తు చేశారు. వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కల్వర్టు మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులుఎస్డిఉమర్, శాఖకార్యదర్శిమాదారంశివ కుమార్,ఎ , కుంభం కిం॑ణ్, బన్నీ,బీరయ్య,మొహమ్మద్ సమ్మద్,తదితరులు పాల్గొన్నారు

# పేదల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే సామేలు

*అడ్డగూడూరు, మార్చి 20, ప్రభాతవార్త:*



రాష్ట్రంలో పేదల, బీదల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకున్న మానాయికుంట గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందన్నారు. గ్రామానికి 59 ఇండ్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. మూసి వాగులో చెక్ డ్యాములు నిర్మించి రైతాంగానికి సాగునీరు అందించడమే తన లక్ష ్యంమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విమల, వైస్ చైర్మన్ నర్సి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జోజి, డైరెక్టర్ విద్యాసాగర్, నాయకులు పాశం సత్యనారాయణ, బొమ్మగాని లక్ష్మయ్య, దేశబోయిన వీరయ్య, దేశపోయిన శ్రీను, కడారి శ్రీను, తరాల శ్రీశైలం, బోడ యాదగిరి, యాకయ్య, లింగయ్య మల్లయ్య, మహిళా నాయకులు బొమ్మగాని అంజమ్మ, పడమటి దుర్గ, వినోద, యాదమ్మ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

*బీబీనగర్, మార్చి 20 ప్రభాతవార్త*

:మండలంలోని చిన్న రావులపల్లి గ్రామ పరిధిలోని రైతులు లోఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కోవడంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు ఇవ్వడంతో గురువారం నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబెపు బాలరాజు, ఏనుగు బాల్ రెడ్డి, తూపల్లి లింగారెడ్డి, దేవదాసు, చంద్రయ్య, బెజ్జం శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**మునుగోడు,20మార్చి,ప్రభాతవార్త:**

మాదిగ ,మాదిగ ఉపకులాల చిరకాల డిమాండ్‌ను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం తీసుకున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు అన్నారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తావద్ద మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ,బిసి కుల గణనకు ఆమోదం తెలిపిన సిఎం రేవంత్‌రెడ్డికి ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలపుతూ సిఎం రేవంత్‌రెడ్డి,మంత్రులు దామోదర్ రాజనర్సింహ,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా భీమనపల్లి సైదులు మాట్లాడుతూ మాదిగజాతి సోదరుల చిరకాల ఆకాంక్ష,బిసి కులగణనకు ఆమోదం తెలిపి సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపించిందన్నారు. సిఎం బలహీనవర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు.లోక్‌సభ నేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,తోటి నారాయణ,సర్పంచులు మిర్యాల వెంకన్న,జాల వెంకన్న,మాదగోని రాజేష్‌గౌడ్,పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య,పాల్వాయి జితేందర్ ,చెరుకు వెంకన్న,ఆరెళ్ల సైదులు, వనం యాదయ్య,కుంభం చెన్నారెడ్డి,మేకల మల్లయ్య,అప్పారావు, యాదయ్య పండ్లబండి సైదులు,బుచ్చపోతుల నరసింహ,పోగుల ప్రకాష్, బుచ్చ పోతుల శ్రీను, జనిగల ముత్యాలు, యాదగిరి, కృష్ణ, రామ్‌రెడ్డి, రవి, చంద్రయ్య, కృష్ణ,వెంకటయ్య,కాంగ్రెస్‌పార్టీసీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత నడుం భిగించాలి




**....డివైఎఫ్ఐ**

**మునుగోడు,20మార్చి,ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య సమరయోధులు షాహిద్ భగత్‌సింగ్ స్ఫూర్తితో యువకులు,విద్యార్థులు డ్రగ్స్,గంజాయికి వ్యతిరేకంగా నడుంభిగించాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి కోరారు.స్థానిక మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ ,రాజ్‌గురు సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా భగత్‌సింగ్ స్మారక యువజన ఉత్సవాలలో భాగంగా " సేనో టూ డ్రగ్స్" నినాదంతో విద్యార్థులతో కలిసి గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ యువత, విద్యార్థులు గంజాయి,డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని,దీంతో వారి జీవితాలను నాశనం చేసు కుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.భగత్ కలలుకన్న సమాజంకోసం ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,తమ వంతు బాధ్యతగా సమాజం మార్పుకు యువత, విద్యార్థులు పని చేయాలని కోరార్లు, గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులకు సహకారం అందించాలని అన్నారు. అదేవిదంగా బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ సంఘాలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి నరేష్,యసరాని వంశి కృష్ణ,మండల సహాయ కార్యదర్శి యాట శ్రీకాంత్,చెనగోని గణేష్,ఎస్ఎఫ్ఐ నాయకులు మధు, మధుకర్, భాను ప్రకాష్,శశి,వివిద పాఠశాలల విద్యార్థులు, యువకులు,పాల్గొన్నారు.

# సిఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

**చండూరు,20మార్చి,ప్రభాతవార్త:**

అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన సిఎం రేవంత్‌రెడ్డికి,అందుకు కృషి చేసిన ప్రజాప్రతినిధులకు,ప్రత్యేకంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి స్థానిక కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ముఖ్యమంత్రి చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం,మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు,మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మంచుకొండ సంజయ్,కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్,కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ మండల అధ్యక్షుడు కురుపాటి శేఖర్,కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ పట్టణ అధ్యక్షుడు ఇరిగి శంకర్,కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఇరిగి వెంకటేశం,మాస కృష్ణ,ఇరిగి మల్లేష్,గంటకంపు అశోక్,ఇరిగి చరణ్, యాదయ్య,ఇరిగి ప్రశాంత్,పార్టీ నాయకులు బుషిపాక శంకర్,తదితరులు



పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాల 30ఏళ్ల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ పోరాటానికి బాసటగా నిలిచి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ స్ఫూర్తికి అనుగుణంగా పార్టీమెంటరీ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆలోచనలమేరకు ఎస్సి కులాల అన్ని వర్గాలవారికి విద్యా ఉద్యోగ రంగాల్లో అవకాశాలు,సమాన పంపిణ ధ్యేయంగ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన సిఎం రేవంత్‌రెడ్డికి మాదిగ విద్యార్థులు,మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

## ...ఎంఈవో నీరుడు అంజయ్య

**చింతపల్లి,20మార్చి,ప్రభాతవార్త:**

పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైందని ఎంఈవో నీరుడు అంజయ్య తెలిపారు.ఈ నెల 21వ తేదీనుండి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.గురువారం పరీక్ష కేంద్రాలను ఎంఈవో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా అన్ని కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు,ఫ్యాన్లు,లైట్లతోపాటు విద్యుత్ సమస్య రాకుంఆ చూసుకుంటున్నామన్నారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పరీక్షలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఉదయం 9:30నుంచి 12:45ని. వరకు జరిగే పది పరీక్షలు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, మాతృశ్రీ హైస్కూల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూడు కేంద్రాలలో 540మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్‌లు,ఎలక్ట్రానిక్‌గాడ్జెట్లకు అనుమతి లేదని అన్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్, పరీక్షప్యాడ్, పెన్,పెన్సిల్, స్కేల్స్‌కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.పరీక్ష సమయంలో విద్యార్థులపై ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని ఎంఈవో అంజయ్య తెలియజేశారు.







# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

**మర్రిగూడ,20మార్చి,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండలంలో లెంకలపల్లి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో పలువురికి మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు రామదాస్ శ్రీనివాస్ లబ్దిదారులకు పంపిణి చేశారు. బిచ్యాల శ్రీదేవికి రూ.27వేలు,వరికుప్పల గంగయ్యకు రూ.7,500లు,ఐతగోని పింకికి రూ,.5వేలు మంజూరు అయ్యాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం,చాపల రవి,ఐతగోని వెంకన్న,పెంబళ్ల గిరి,మేతరి శంకర్,పెంబళ్ల లింగయ్య,పగిల్ల హరీష్,దాసరి వెంకన్న, దామెర మల్లేష్, చాపల మల్లయ్య,ఏర్పుల వెంకన్న, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన గ్రామ కార్యదర్శి

**మర్రిగూడ,20మార్చి,ప్రభాతవార్త:**



మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామంలో ఉపాధిహామీ పనులను గురువారం గ్రామ కార్యదర్శి శ్రవణ్‌కుమార్ పరిశీలించారు.ఇప్పబండల సమీపంలో సర్వే నెంబర్ 170,169లో నిర్వహిస్తున్న ఉపాధిపనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరు కూలీరేటు పడేవిదంగా పనులు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలంతోపాటు పలువురు ఉపాధి కూలీలు మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు

## ...గ్రామ కాంగ్రెస్ నాయకలు

**చండూరు రూరల్,20మార్చి,ప్రభాతవార్త:**



చండూరు మండలంలోని పుల్లెంల గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఉన్నదని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన నిధులనుంచి సింగిల్‌ఫేజ్ బోర్ మోటర్‌ను మంజూరు చేశారు.గురువారం ఎస్సీ కాలనీలో బోర్‌మోటార్ భిగించారు.గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు,గ్రామ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్‌గౌడ్,కాంగ్రెస్ నాయకులు మందడి శంకర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు పాలకూరి భిక్షమయ్య,మాజీ ఎంపిటిసి సీత యాదయ్య,ఇరిగి బుచ్చయ్య,వెంకన్న,పోలె రవి,పెసర్ల యాదయ్య, సిద్ధు,సుఖేందర్,ఇరిగి సైదులు,పోలె సాయిలు, చెడుబుద్ది సాయిలు,సీత రాజీవ్,పంచాయతీ కార్యదర్శి ప్రభువర్ధన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**మూడు కేంద్రాల్లో పరీక్షలు రాయనున్న 443 మంది విద్యార్థులు!!**

**తెలుగు మాధ్యమంలో 24 మంది, ఆంగ్ల మాధ్యమంలో 419 మంది**



**చిట్యాల రూరల్, మార్చ్ 20, ప్రభాతవార్త :** పదోతరగతి వార్షిక పరీక్షలను ఈ నెల 21 నుంచి పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చిట్యాల మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ తెలిపారు. ప్రభాతవార్త ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ చిట్యాల మండల వ్యాప్తంగా మొత్తం 9 ప్రభుత్వ, 6 ప్రైవేట్ పాఠశాలల నుంచి 443 మంది విద్యార్థులు 3 పరీక్షా కేంద్రాల్లో పది పరీక్షలు రాయనున్నారు. వీరిలో 203 మంది బాలురు, 240 మంది బాలికలున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 242 మంది విద్యార్థులు ( 134 మంది బాలురు, 108 మంది బాలికలు), ప్రైవేటు పాఠశాలలకు చెందిన 201 మంది విద్యార్థులు ( 121 మంది బాలురు, 80 మంది బాలికలు) పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 24మంది తెలుగు మాధ్యమంలో, 218 మంది ఆంగ్ల మాధ్యమంలో, ప్రైవేట్ పాఠశాలలకు నుంచి 201మంది ఆంగ్ల మాధ్యమంలో పరీక్ష రాయనున్నారు. ఇప్పటికే రెండు సెట్ల ప్రశ్నాపత్రాలను స్థానిక పోలీసు స్టేషన్ లో భద్రపర్చాం. పరీక్ష ప్రారంభానికి ముందు రాష్ట్ర విద్యాశాఖ నుంచి వాట్సాప్ ద్వారా వచ్చిన సమాచారం మేరకు ఏ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు అందించాలనేది నిర్ణయం అవుతుంది. ఉదయం 8.30 గంటలకు వీటిని పోలీసు స్టేషన్ నుంచి భద్రత నడుమ పరీక్షా కేంద్రానికి చేరవేస్తారు. కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నపత్రం తెరుస్తారు. 20 మంది విద్యార్థులకు ఒకరు చొప్పున 28మంది ఇన్విజిలేటర్లను నియమించారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకే హాల్ టికెట్ తో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తేరాదు. పరీక్ష సమయం ముగిసేంత వరకు బయటకు రావడానికి వీలులేదు. ఈసారి 24 పేజీలతో కూడిన జవాబుపత్రాల బుక్లెట్ ను, భౌతిక, జీవశాస్త్ర పరీక్షలకు మాత్రం 12 పేజీలతో కూడిన బుక్లెట్ ను అందిస్తారు. భౌతిక, జీవశాస్త్రం మినహా అన్ని సబ్జెక్టుల పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. విద్యార్థులను ఉదయం 9 గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతిస్తారు. నిమిషం ఆలస్యం నిబంధన లేదు. ఆలస్యమైన వారికి ఐదు నిమిషాల వెసులుబాటు ఉందని మండల విద్యాధికారి సైదానాయక్ తెలిపారు.




## పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడంలో పాలకులు విఫలం

*చిట్యాల రూరల్, మార్చ్ 20, ప్రభాతవార్త :*



సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి చేయడంలో పాలక పక్షాలు విఫలమయ్యాయని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సాగునీరు లేకపోవడంతో ఎండిపోయిన వరి, మిర్చి పంటలను గురువారం సీపీఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, ఉదయసముద్రం వంటి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో పనులు చేయాలని డిమాండ్ చేశారు. కాల్వల పనులు పెండింగులో ఉండటం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండిపోయి, రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, మండల అధ్యక్షుడు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లడే రాములు, సిపిఎం, రైతు సంఘం మండల నాయకులు నెలికంటి నర్సింహా, పంది నరేష్, మెట్టు నర్సింహా, సుర్కంటి మోహన్ రెడ్డి, అరూరి శంభయ్య, చిర్రగోని లింగయ్య, కందాటి యాదిరెడ్డి, సుర్కంటి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశంనీ సన్మానించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు

**మాచర్ల సైదులు మాదిగ**

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 20** సామాజిక న్యాయసాధనలో ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర అసెంబ్లీలో చట్టబద్ధత కోసం కృషిచేసిన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కిగురువారం రోజు నకిరేకల్ పట్టణంలో లీళిశిలీ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మాదిగ ఆధ్వర్యంలో దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొని లీలితి వేముల వీరేశం కి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేసుకుని అభినందనలు తెలుపుకోవడం జరిగింది...ఈ కార్యక్రమంలో లింగాల వెంకన్న, బొజ్జ సుందర్, ఎడ్ల ప్రవీణ్, వంటెపాక శ్రీకాంత్ డీజే, వంటెపాక అంబేద్కర్, ఏర్పుల తాజేశ్వర్, చెడిపల్లి కాశీరాం, చెట్టి పెల్లి భాస్కర్, వంటెపాక తిరుపతయ్య, కాటేపల్లి శ్రీరాములు, వంటల రామలింగం, గుండ్లపల్లి యాదగిరి, నకిరేకంటి



అంజయ్య, కత్తుల వీరు, బొంబాయి శ్రీను, మట్టి సాల్మన్, గోసుకొండ రమేష్, మార్షల్, వంటెపాక అశ్విన్, చింత చిరుత, దుర్గం రాములు, వంటెపాక దాసు, యాతాకుల శ్రీను, యాతాకులసైదులు, వంటెపాక సైదులు, జిల్లా ఆనంద్, బండి శీను, డాక్టర్ మాచర్ల జగ్జీవన్ రామ్ మరియు డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు...

## రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఇచ్చిన దైద రవీందర్

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 20*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల చీమల గడ్డ ప్రాంతంలో గల మసీదు నందు రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి ఎండి యూసఫ్ . ఎండి జానీ. ఎండి జలాల్ షరీఫ్ ఉద్దీన్. ఎస్ కె గుల్సన్ వలి. ఎస్. కె. సైదులు ఎస్ కే షారుక్ ఖాన్ ఎస్ కే మోలాలి సల్మాన్ యాహు. షేక్ జహంగీర్ . ఒంటిపాక నక్షత్ . పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వెంకటయ్య కు ఆర్థిక సహాయం అందజేత



*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 20*

జిల్లా పరిషత్ ఉన్నం పాఠశాల నకిరేకల్ 198687 బ్యాచ్ కు చెందిన తాటికల్ గ్రామ నివాసి జిల్లా వెంకటయ్య ( లారీ యాక్సిడెంట్ ) లో మరణించడం జరిగింది. అతనిది చాలా పేద కుటుంబం ఇట్టి విషయము తెలుసుకున్న. 198687 అసోసియేషన్ వారు వాట్సాప్ గ్రూప్ ద్వారా చిన్ననాటి మిత్రులకు తెలియజేయడం జరిగింది. వారు స్వచ్ఛందంగా ఆర్థిక సహాయము మరియు గ్రాసరీ ఐటమ్స్ ను ఇవ్వడం జరిగింది. ఇట్టి ఆర్థిక సహాయాన్ని వారి కుమార్తె పేరు మీద ఫిక్సుడు డిపాజిట్నీదీ చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమానికి అసోసియేషన్ సభ్యులైన సూదిని శ్రీనివాస్ రెడ్డి, లయన్ రావిరాల అశోక్, కొండ కాటమయ్య , మిరియాల రమేష్, రవికుమార్, లీ శీను మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుందూరు లక్ష్మారెడ్డి మృతి.

**మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నివాళులు.**



**నిడమనూర్ ప్రభాతవార్త 20** నిడమానూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ నిన్న రాత్రి మృతి చెందారు. గురువారం మాజీ సీఎల్పీ నేత మాజీ మంత్రి కుందూరు లక్ష్మారెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎన్ని లేని సేవ చేశారని అన్నారు అనంతరం లక్ష్మారెడ్డి కృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకత్ సత్యం, కర్నాటి లింగారెడ్డి, ఆలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్, చంద్రశేఖర్ రెడ్డి, వల్లభ రెడ్డి, మాజీ జడ్పిటిసి రామేశ్వరుమట్టారెడ్డి చాపల యాదగిరి రెడ్డి, ఉన్నం,చిన్న వీరయ్య, ప్రభాకర్, డాక్టర్ కాశీనాథ్, తుకారాం, మంగినపల్లి వెంకటయ్య, మెరుగు మధు,చాపల వెంకట్ రెడ్డి, ఇస్తారు రెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చరక శ్రీను, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీ ఆమోదించడంపై హర్షం వ్యక్తం

**పెద్దవూర మార్చి 20 ప్రభాతవార్త** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పెద్దవూర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఊరే వెంకన్న గారు మరియు పులిమల కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటపల్లి వెంకటయ్య గారు, కోట లక్ష్మయ్య గారు, కిలారి మురళి యాదవ్, ఊరే సైదయ్య,కోట అంజి, ఊరే సైదులు, రావుల సైదులు, అయితేబోయిన అంజి గౌడ్, మున్నా, ముని కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మహిళ చదువుకుంటే కుటుంబంతో పాటు, దేశమే అభివృద్ధి చెందుతుంది

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 20** గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో కోటి రూపాయల ఎస్ డిఎఫ్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లా డుతూ చదువు ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని, కుటుంబాలు బాగుపడాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవాలి అన్నారు. ఇంటర్మీడియట్ విద్య జీవితాన్ని మార్చే సమయమని, అందువలన సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదివి పైకి రావాలని, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినిలు చదవాలన్నారు. రామగిరి మహిళా డిగ్రీ కళాశాలను దశలవారీగా అంచలంచలుగా అభివృద్ధి చేస్తున్నామని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. నిర్మాణంలో ఉన్న మరో నూతన బ్లాక్ ను త్వరలోనే ప్రారంభిస్తామని ,అంతేకాక బయో టెక్నాలజీ ల్యాబ్ ను పూర్తి చేయిస్తామని తెలిపారు. విద్యార్థినిలు సెల్ ఫోన్ ను తక్కువగా వాడాలని, సెల్ఫోన్ తో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు.





ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా జూనియర్ కళాశాలను బాగా అభివృద్ధి చేయడం జరిగిందని, 400 నుండి 3000 వరకు విద్యార్థుల సంఖ్యను పెంచడం జరిగిందని, అలాగే మహిళా డిగ్రీ కళాశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఈ సంవత్సరం స్టేట్ ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీలను మంజూరు చేసిందని, నల్గొండ ఏ టి సి ని త్వరలోనే ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించేందుకు విద్య చాలా ముఖ్య మన్నారు. అందువల్ల విద్యార్థినీ లు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకు ఓర్చి పిల్లలను చదివిస్తారని, అందువల్ల కష్టపడి చదవాలన్నారు. ప్రభుత్వం కల్పించే ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు మాట్లాడగా, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి ఎస్ ఎల్ బి సి కాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల పక్కన మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ పంపు, రెస్టారెంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. కాగా 381 సర్వే నంబర్ లో పెట్రోల్ పంపు, రెస్టారెంట్ మహిళా సమాఖ్యల ద్వారా నిర్వ హించేందుకు గాను రెండు ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదే శించారు. అనంతరం ఎస్ ఎల్ బి సి బత్తాయి మార్కెట్లో నిర్మాణంలో ఉన్న తాగునీటి వాటర్ ట్యాంక్ ను తనిఖీ చేశారు .వాటర్ ట్యాంకు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తో పాటు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

# జాతరకు ముస్తాబైన గట్టు మైసమ్మ ఆలయం

**మూడురోజులపాటు జరుగనున్న ఉత్సవాలు**
**వివిధ గ్రామాలనుండి తరలి రానున్న భక్తులు**

**చింతపల్లి,20మార్చి,ప్రభాతవార్త:** భక్తులు కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ జాతర ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. హైద్రాబాద్-నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై చింతపల్లి నసర్లపల్లి గ్రామాల మధ్య రోడ్డు పక్కనే శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ మాత ఆలయాన్ని సుమారు 40ఏళ్ల క్రితం నిర్మించారు. అంతకుముందు ఇక్కడ చిన్న గుడి మాత్రమే ఉండేది. భక్తులు ఇచ్చిన విరాళాలతో అమ్మవారి విగ్రహాన్ని 22 ఏళ్ల క్రితం ప్రతిష్టించి ఆలయాన్ని నిర్మించారు. దేవాలయం రాష్ట్ర రహదారిపక్కనే ఉండటంతో మండల ప్రజలే కాకుండా ఇత మండలాల ప్రజలుఎంతో నమ్మకంతో అమ్మవారిని కొలుస్తారు. ఆలయ ప్రాంగణంలో నాగుల పుట్ట ఉన్నది. దీంతో అమ్మవారి దర్శనం అనంతరం పుట్టలో పాలు పోసి, గుడ్లు, పండ్లు పెట్టి నాగులకు పూజలు నిర్వహిస్తారు. భక్తులు ప్రతి ఆది, శుక్రవారాల్లో ముడుపులు కట్టి కోర్కెలు కోరుకుంటారు. కోరిన కోర్కెలు తీరగానే అమ్మవారికి పూజలు జరిపి కందూర్లు చేస్తారు. రహదారిపై వచ్చిపోయే భక్తులో ఆలయం ఎల్లప్పుడూ సందడిగా ఉంటుంది. నూతన వాహనాలు కొనుగోలు చేసినవారు ఇక్కడ పూజలు చేయిస్తుంటారు.





**మూడు రోజులపాటు ఉత్సవాలు:**

తనను నమ్మిన భక్తులను చల్లగా చేసే తల్లి, కరుణించి కాఆపోడు ముగ్గురమ్మల మూల పుటమ్మ శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ జాతర ఉత్సవాలు 23 నుండి మూడురోజులపాటు వైభవం గా జరుగనున్నాయి. ఆదివారం జాతర ప్రారంభం, అమ్మవారి పూజ, సోమవారం బోనాలు, ఫలహారపు బండ్లు ,వనవాసం, అన్నదానం, 25న ముగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. జాతర ఉత్సవాల సందర్భంగాఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థ్యం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఆలయ నిర్మాణం, ఉత్సవాలను భక్తుల విరాళాలతో ఏటా ఘనంగా నిర్వహించు కోవడం విశేషం. ఉత్సవాల సందర్భంగా భజనలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పీఠాధిపతులతు దున్న ఇద్దయ్య, కురుమిద్దె జంగయ్య, పర్వతనంద స్వాములు, బాలయ్య, రాములు ప్రతిష్ఠించిన ఈ శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ పూజలను పూజారి గండికోట చంద్రశేఖర్ ప్రతినిత్యం నిర్వహిస్తుంటారు.

**అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం:**
**ఆలయ పూజారి గండికోట చంద్రశేఖర్.**



23నుంచి 25 వరకు నిర్వహించనున్న శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ మాత జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. రాష్ట్ర రహదారి పక్కనే దేవాలయం ఉండటం తో చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు అమ్మవారిని దర్శించుకుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులు అమ్మవారి జాతర ఉత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# పబ్లిక్ టాయిలెట్ కోసం స్థల పరిశీలన ఎంపీడీవో ఎల్. చంద్రమోళి

పెద్ద అడిశర్లపల్లి మార్చి 20 ప్రభాతవార్త: జన సమూహాలున్నచోట రోడ్డు పక్కన పబ్లిక్ టాయిలెట్ ను నిర్మించడం కోసం గురువారం నాడు కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారి పైన అంగడిపేట స్టేజి వద్ద ఎంపీడీవో ఎల్ .చంద్రమోళి స్థలాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ కింద మూడు లక్షల వ్యయంతో పబ్లిక్ టాయిలెట్ ను నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు, ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మటి సతీష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ కావ్య, వంగాల వెంకట్ రెడ్డి, ఏపీవో శ్రీనివాస్, ఇంచార్జ్ ఈసీ దశరథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు



# నల్లగొండ వార్త

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 20** రేపటి నుంచి వచ్చే నెల ఏప్రిల్ 04 వ తేది వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**...ఎమ్మెల్యే బాలు నాయక్**



**చింతపల్లి,20మార్చి,ప్రభాతవార్త:** గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మండల పరిధిలోని కిష్టరాయినపల్లి, పికె పల్లి, మల్లేపల్లి, యం. మల్లేపల్లి గ్రామాలలో నూతననంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు, తక్కెళ్లపల్లి గ్రామంనుండి యం. మల్లేపల్లివరకు రూ. 4కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బిటిరోడ్డు నిర్మాణ పనులకు గురువారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్ధశ వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో గత పాలకుల చేతుల్లో నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. గ్రామాభివృద్ధికోసం ఎల్లవేళలా కృషి చేశానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విదంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుకల వెంకటయ్యగౌడ్, మాజీ ఎంపిపి భవాని పవన్‌కుమార్, మాల్‌మార్కెట్ కమిటి చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ సర్పంచులు ముచ్చర్ల యాదగిరి, కాయితి జితేందర్‌రెడ్డి, గుండ్లపల్లి అనిత నరసింహారెడ్డి, ముద్దం సత్తమ్మ మారయ్యగౌడ్, ఉజ్జిని హేమలత నరేందర్‌రావు, వాంకుడోత్ సక్రునాయక్, పద్మపూల్ సింగ్, మాజీ జెడ్పీటిసి హరిలాల్ నాయక్, మాజీ వైస్ ఎంపిపి యాదిగౌడ్, మాజీ ఎంపిటిసిలు ఉప్పు శ్రీశైలం, దొంతం కమలమ్మ వెంకట నరసింహారెడ్డి, గుణమోని కొండల్ యాదవ్, అంగిరేకుల గోవర్ధన్, మాస మంజులభాస్కర్, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, ముద్దం కృష్ణయ్య, గోవిందు రవి, శతఘ్నురాజు, ఈరటి మల్లేష్, ఎమ్మార్వో రమాకాంత్‌శర్మ, ఎంపిడివో సుజాత, పిఆర్ ఏఈ వినయ్‌నాయక్, వివిద గ్రామాల పంచాయతీ కార్య దర్శులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారునికే ఇండ్లు అందజేస్తాం : ఎమ్మెల్యే

*ఆలేరు మార్చి 20 ప్రభాతవార్త*

అర్హులైన లబ్ధిదారునికే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు అన్నారు. గురువారం ఆలేరు మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఇందిరమ్మ ఇండ్ల నమూనా అవగాహన సదస్సు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వం చెప్పిన విధంగానే ఇండ్లు నిర్మాణం చెయ్యాలని అధికారులకు చెప్పారు.. 400 అడుగుల నుండి 600 అడుగులు కలిగి ఉండాలన్నారు. మండలంలోని మంతపురి గ్రామానికి 47 ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఆలేరు



నియోజకవర్గానికి ఒక సంవత్సరంలో 3500 ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నారు ఈ మార్చి నుండి ఇంకో 3500 ఇండ్లు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది మొత్తం 7000 ఇండ్లు మన నియోజకవర్గానికి వస్తాయని సూచించారు. మంతపురి గ్రామంలో మార్చి 31 వరకు ముగ్గు పోసి మే నెలలో ఇండ్ల లోపలికి పోవాలన్నారు. బీసీలకు 5 లక్షల రూపాయలు ఇల్లు నిర్మాణానికి ఇస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, హౌసింగ్ పీడీ విజయ్ సింగ్, ఏఈ కత్తి కోటయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ గోపాల్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ చైతన్య, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ చైతన్య రెడ్డి కమిషనర్ శ్రీనివాస్, తాసిల్దార్ అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్ వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు ఏ జాస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

# మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

*నడిగూడెం, మార్చి 20, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి లు అన్నారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీ రాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటాన్ని గుర్తించి, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రప్పించిన రోజునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల్లో కంటే ఎస్సీల వర్గీకరణ చేపడతామని మాదిగలకు



ఇచ్చిన మాట ప్రకారం అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారిగా బిల్లు ఆమోదింప చేయటం ఇచ్చిన మాట కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాదిగల పక్షపాతిగా నిరూపించుకుందాం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా బీసీల కులగణన చేసి, బీసీల జనాభా మేరకు 42!! రిజర్వేషన్లు పెంపుదలకు అసెంబ్లీలో బిల్లు ఆమోదింప హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. ఎస్సీల వర్గీకరణ, బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లులో అసెంబ్లీలో ఆమోదింపజేసి కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. రెండు బిల్లులను ఆమోదింప చేయటం పట్ల రాష్ట్ర మంత్రి మండలికి, ఉత్తమ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ , దేవబత్తిని రమేష్ ప్రసాద్, దున్నా శ్రీనివాస్, బడేటి వెంకటేశ్వర్లు, బాణాల నాగరాజు, గడ్డం మల్లేష్ యాదవ్, గుర్రం నీలిమా గాంధీ, రామిని విజయవర్ధన్ రెడ్డి, గోసుల రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్, నాయకులు పాతకోట్ల నాగేశ్వరరావు, సోమ గాని రవి, గోపాల దాసు గోవిందు, కటికల పుల్లయ్య, వేల్పుల సోమయ్య, నాగిరెడ్డి వీరారెడ్డి, లంజపల్లి సైదులు, నూకపంగు వెంకటేశ్వర్లు, పల్లపు శ్రీనివాస్, గుండు విజయ రామారావు, నలమాధ వీరబాబు, వల్లెపు శ్రీనివాస్, దున్నా రాజు, రెడ్డి సైదులు, మండవ నర్సయ్య, కంభంపాటి శ్రీనివాస్, గుంజా మురళి తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

*అనంతగిరి మార్చి 20 ప్రభాత వార్త:*

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండి దానిని అరికట్టేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని తహశీల్దార్ హిమబిందు కోరారు. మండల సమాఖ్య కార్యాలయ సమావేశంలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత అక్రమ రవాణా వంటి అంశాలపై వివో అధ్యక్షురాల్లు, వివోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతి పెద్ద నేరమన్నారు. మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు ఉద్యోగం, ప్రేమ పెళ్లి, సినిమా అవకాశాల పేరుతో మోసాలకు గురవుతున్నారని గుర్తుచేశారు. మానవ అక్రమ రవాణాపై ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారులకు సమచారం అందించాలన్నారు. అనంతరం ఏపిఎం లక్షీ ్మ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా పై వివోలకు అవగాహన కల్పించి, వారి ద్వారా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు



నిర్వహించేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు లక్షి ్మ, యేసు, ఓబిఎమ్ లు తదితరులు పాల్గొన్నారు

## మాధవరం లో చలివేంద్రం

*మునగాల మార్చి 20 ప్రభాతవార్త*





మాధవరం గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని ఎంపీ డీవో రమేష్ దీన్ దయాల్ ప్రారంభించారు . ప్రయాణికుల దాహార్తి తీర్చేం దుకు చలివేంద్రాలు దోహదపడతాయన్నారు. వేసవి మంచినీటి తాపాన్ని తీర్చే విధంగా పలువురికి మంచినీటి అందించడం పుణ్యం దక్కుతుందన్నారు. ప్రతి గ్రామంలో చలివేంద్రాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసినట్లయితే ప్రయాణికుల ప్రజల దాహార్తి తీర్చే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కలకోవ లో సంఘబంధం నూతన కమిటీ ఎన్నిక



*మునగాల మార్చి 20 ప్రభాతవార్త*

మండలపరిధిలోని కలకోవ గ్రామంలో స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆవరణంలో సంఘబంధం 1 నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘబంధం అధ్యక్షురాలుగా పనస లక్షి ్మ శంకర్, ఉపాధ్యక్షురాలుగా: బచ్చలకూరి. రేణుక, కార్యదర్శి పాతకోట్ల. సరిత, సంయుక్తార్యదర్శిగా మామిడి. సుధారాణి, కోశాధికారిగా తంగెళ్ల. విజయలక్షి ్మ, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీసీ ఉబ్బపల్లి .సత్యం తెలిపారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో 44 సంఘాలు హాజరైనారన్నారు. సంఘ బంధం నిర్వహణ బాధ్యతాయుతంగా చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో వి. బీ. కే. లు కుంభజడ పద్మ, పనస లక్ష ్మయ్య, సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ



*చిలుకూరు మార్చి 20 ప్రభాతవార్త*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైనదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ అన్నారు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ తీర్మానం చేసి బిల్లు ఆమోదం తెలపడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్. ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం జగ్జీవన్ రామ్ నగర్ కాలనీలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ది శ్రీను మాదిగ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు మల్లె పంగు సూరి బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులుబోయిల్ల పాపయ్య అమరారపు శ్రీమన్నారాయముదిగొండ బాలు కందుకూరి వెంకటేశ్వర్లు శరత్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన గీత కార్మికులందరికీ రక్షణ మోకులు



*కోదాడ, మార్చి 20, ప్రభాతవార్త :*

జిల్లాలో అర్హులైన గీత కార్మికులందరికీ విడతల వారీగా సేఫ్టీమోకులు రాష్ట్ర బారీ నీటిపారుదల, పౌరసరపాల శాఖామాత్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్ పద్మావతి రెడ్డిల సహకారంతో అందజేస్తామని కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కే ఎల్ ఎన్ ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో 40 మంది గీత కార్మికులకు సేఫ్టీమోకులు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సేఫ్టీమోకులను అందజేసే కార్యక్రమం చేపట్టిందని ఈ మోకుల వలన ఎలాంటి ప్రమాదాలు జరగవని, ప్రమాదాలను అరికట్టుటకు గీత కార్మికుల రక్షణ కోసం ఈ మోకులను తయారు చేసినట్లు తెలిపారు. విడతలవారీగా అర్హులైన వారందరికీ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ జ్యోతి , సోమ గాని ఖాజా గౌడ్ ,నరసింహారెడ్డి, పాపిరెడ్డి, కారింగుల నరేష్, గుండాల వెంకన్న, సోమ గాని వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## మునగాలలో రేవంత్, ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



*మునగాల మార్చి 20 ప్రభాతవార్త*

మునగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,ఉత్తం పద్మావతి రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కే .జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు బలహీన వర్గాల పేదల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ కులగణనలో బీసీ 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం జరిగిందన్నారు . ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు తెలిపారు. పేదింటి వారి సొంతింటి కల నెరవేరే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి కల నెరవేరబోతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి. బుచ్చి పాపయ్య మండల ఉపాధ్యక్షులు సామ్యూల్ మట్టయ్య , ఈదారావు , శ్రీనివాస్ గౌడ్ ,గండు అంజయ్య ,చింతకాయల నాగరాజు, టి సాయికుమార్ పనస విజయ్ గౌడ్, పసుపులేటి గోపి ,సురేష్ , నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# నీటిని విడుదల చేయాలంటు రాష్ట్ర రహదారిపై రైతుల ధర్నా

.మాడుగులపల్లి, మార్చి 20ప్రభాత వాం

.మండల కేంద్రంలో గురువారం నాడు, మండల కేంద్రంలో, అద్దంకి నార్కట్ పల్లి రహదారిపై అఖిల పక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ యొక్క హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కనేకల్ నారాయణపురం దాచారం మాడుగులపల్లి సీతయ్య తండా వరకు వరద కాలువ పై ఆధారపడి రైతులు వరివేసుకోవడం జరిగింది కానీ ప్రభుత్వం తీరా పంట చేతికొచ్చే సమయంలో వరద కాలువ నీటిని నిలుపుదల చేసి రైతులకు తీవ్ర అన్యాయానికి గురి చేసిందని, బిజెపి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉన్నది దాదాపు 400 నుంచి 500 ఎకరాలు ఎండిపోయే ప్రమాదం ఉన్నదని గత వారం రోజుల నుండి నల్గొండ నియోజకవర్గంలో ఉన్న ఐదు గ్రామాలు సాగర్ నియోజకవర్గంలో పరిధిలో ఉన్న గజల పురం, పూసల పాడు, కన్నెకల్, గోపాలాపురం, ధర్మపురం, అభంగ పురం గ్రామాలను అఖిల పక్షం ఆధ్వర్యంలో, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై అధ్యయనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు వరద కాలువ నీళ్లను ఆపడంతో తీవ్రమైన ఇబ్బందులు అవుతున్నాయని



తెలపడం జరిగింది తక్షణమే అధికారులు ప్రభుత్వం స్పందించి వరద కాలువ నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు ఉన్న వారిని కాపాడాలని అదేవిధంగా రైతుల ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో,వెంకటరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చారి రాములు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి

మాడుగులపల్లి, మార్చి 20ప్రభాత వార్త.



పది శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి విద్యార్థులు చక్కగా చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చి చదివిన పాఠశాల కు, చదువు నేర్పిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్ ఈ ఓ వెంకటమ్మ మాట్లాడారు. మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా, సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకొని పరీక్షలు రాయాలని విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

## నేటి పదిపరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

త్రిపురారం.ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(189 మంది) కంప సాగర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల (176 మంది)పరీక్షా కేంద్రాలలో ఈనెల 21 నుండి వచ్చే నెల 4వరకు నిర్వహించనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం తుంగపాడు జిల్లా పరిషత్ పాఠశాల తో సహా మండలంలోని 5జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కంప సాగర్ ఆదర్శ పాఠశాల, 3 ప్రైవేటు పాఠశాలలలోగల 362 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు ఆయా పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదు నిమిషాల ఆలస్యాన్ని అనుమతించినట్లు పరీక్షా కేంద్రాలకు ముందుగానే విద్యార్థులు చేరుకోవాలన్నారు. పరీక్షా పేపర్ లు స్థానిక పోలీస్ స్టేషన్ లో భద్రపరిచినట్లు, క్యూ ఆర్ కోడ్ తో పాటు క్రమ సంఖ్య ముద్రించిన 24/12 జవాబు పత్రాలను అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా మానసిక ప్రశాంతతతో పరీక్ష నిబంధనలను పాటించి ప్రణాళిక బద్ధంగా పరీక్షలు రాయాలన్నారు. ఆయా పరీక్షా కేంద్రాలను మంచినీరు, బెంచీలు, ప్రథమ చికిత్స పరికరాలతోపాటు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల లో పరీక్షలు నిర్వహిస్తున్నందున ఎలక్ట్రానిక్ వస్తువుల నిషేధం ఉందన్నారు. పరీక్షల విధుల్లో చీఫ్ సూపర్నెంటెడ్, డిపార్ట్మెంట్ అధికారులతో పాటు ఇన్విజిలేటర్లు పాల్గొంటారన్నారు.

## భూగర్భ జలాలు పెంచేందుకు పాటుపడాలి

కూసుమంచి, మార్చి 20 (ప్రభాతవార్త)

: భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతి రైతు తమవంతు బాధ్యతగా ముందుకు రావాలని పాలేరు డివిజన్ వ్యవసాయ సంచాలకురాలు సరిత రైతులను ఉద్దేశించి అన్నారు. గురువారం మండలంలోని నాయకన్ గూడెంలో ఏవో వాణితో కలిసి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

త్రిపురారం. ప్రభా తవార్త.



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు గురువారం ముగిశాయి. ఈనెల 5 నుండి ప్రారంభమైన ఇంటర్ ప రీక్షల్లో భాగంగా ద్వితీయ సంవత్సరం రసాయన శాస్త్రం 2 పరీక్షతో వార్షిక పరీక్షలు ప్రశాంతంగా పూర్తయినట్లు చీఫ్ సూపరిడెంట్ మంచి కంటి వెంకటేశ్వర్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరానికి 313 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 304 మంది మాత్రమే హాజరైనట్లు ఆయన తెలిపారు. పరీక్షలు పూర్తి అవడంతో విద్యార్థులు పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ వీడ్కోలు పలికారు.

## న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ ల అందచేత

మాడుగులపల్లి, మార్చి 20ప్రభాత వార్త



మండలంలోని, కుక్కడం నందు గల (కేజీబివి ) కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి పరీక్షలకు హాజరువనున్న 54మంది విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్ రెండు పెన్నుల ను ఫౌండేషన్ చైర్మన్ శివలీల చేతుల మీదుగా అందచేశారు.కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ వసంత కుమారి, సునీత, ఉపాధ్యాయినిలతో పాటు, లక్ష్మి ్మ భాయ్, చిట్యాల సురేంద్ర పాఠశాల విద్యార్థినీ లున్నారు.ఈ సందర్బంగా శివలీల మాట్లాడుతూ విద్యార్థినీలు శ్రద్ధ తో, చదివి పాఠశాలకు, ఉపాధ్యాలకు కన్న తల్లి దండ్రులకు మీ భవిష్యత్తు కు చక్కటి ప్రణాళికతో సిద్ధం కావాలని మాట్లాడారు.

## ఎమ్మెల్సీని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు కోటేష్

.మాడుగులపల్లి, మార్చి 20ప్రభాత వార్త



ఇటీవల, ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికైన శంకర్ నాయక్ ను మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నాయకులు కోటేష్.ఈ సందర్బంగా మండలంలోని పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

# మిర్యాలగూడ వార్త

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త




నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ అన్నారు.గురువారం భగ్‌సింగ్ స్మారక విద్యార్థి యువజనోత్సవాల్లో భాగంగా పట్టణంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలోడ్రగ్స్ గంజాయి, మాదకద్రవ్యాలు నిర్మూలించాలని 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతోయువత బంగారు భవిష్యత్ నాశనమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు పతాని శ్రీను, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్, బిక్షం, వీరన్న, రమేష్, శివ, వంశీ, రాజు, అఖిల్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత పౌరులుగా ఎదగాలి

మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త



విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత పౌరులుగా ఎదగాలని ప్రధానోపాధ్యాయురాలు రేపాల పుష్పలత అన్నారు.దామరచర్ల మండలం వీర్లపాలెం హైస్కూల్‌లో గురువారం పూర్వ విద్యార్థులు రమావత్ రవి, రూపావత్ రమేష్, పాతులోతు హనుమాలు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్‌ను పుష్పలత చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మె మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయసంఘం రాష్ట్ర నాయకులు పసుల కాశీయాదవ్, ఉపాధ్యాయులు కట్టెబోయిన కోటియాదవ్, బాలు, శాంతాకుమారి, రాధ, సారయ్య, నర్గీస్, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డుల్లో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారంమిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూస్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సహకారంతో పేదలందరికి కార్పొరేట్ వైద్యం అందించే విధంగా ముఖ్యమంత్రి సహాయనిధిపథకంలో లబ్దిచేకూరేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, పార్టీ 25వ వార్డు ఇంచార్జిగోదాల జానకిరాంరెడ్డి, శ్రీనివాస్, పాతూరు శరత్, చల్లా వెంకన్నయాదవ్, చక్రీనాయక్, బంటు శ్రీనివాస్, బల్గూరి శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు.

# నిక్షయా పథకం క్రింద నిరుపేదలకు నిత్యవసరాలు పంపిణీ

**23న వాసవి క్లబ్104 ఏ జిల్లా తొలి క్యాబినెట్ సమావేశం**

**వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ విజయలక్ష్మి..**

*నేరేడుచర్ల మార్చి 20 ప్రభాతవార్త*



ఈనెల 23న వాసవి క్లబ్ 104ఏ జిల్లా తొలి క్యాబినెట్ సమావేశాన్ని మిర్యాలగూడలోని ఎం వి ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి తెలిపారు, గురువారం స్థానిక ఎస్ఆర్ కె అపార్ట్ మెంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ. ఈ సమావేశానికి వాసవి జిల్లాలోని ఐఇసి లు, ఐపిసి లు, డి ఐలు రీజియన్ చైర్మన్లు, రీజియన్ సెక్రెటరీలు, ఆర్ ఈ సి లు, జోన్ చైర్మన్లు ,డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, తదితర జిల్లా క్యాబినెట్ అధికారులతో పాటు వాసవి వనిత క్లబ్బుల పి.ఎస్.టి లు హాజరవుతారని, ఆయా క్లబ్లో బాధ్యులు ఈ మూడు నెలల కాలంలో చేపట్టిన సేవా కార్యక్రమాల నివేదికను సమర్పిస్తారని, అంతేకాకుండా భవిష్యత్తులో చేపట్టబోయే సేవా కార్యక్రమాల గురించి చర్చించనున్నట్లు పేర్కొన్నారు, విద్యా సంకల్ప్ కే సి జి యఫ్ దర్శి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని వెల్లడించారు, సేవా రంగంలో ఇతర జిల్లాలకన్నా 104ఏ జిల్లాను ఇతర జిల్లాల కన్నా ఆదర్శంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు, తానునేరేడుచర్ల వాసవి క్లబ్ అధ్యక్షురాలిగా సేవా రంగంలో అడుగుపెట్టి వివిధ హోదాలలో పనిచేసి వాసవి క్లబ్ వి 104 ఏ గవర్నర్ గా ఉన్నత లక్ష్యాలతో పదవీ బాధ్యతలు చేపట్టానన్నారు. అనంతరం నిక్షయ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. సమావేశంలో వాసవి మరియు వనితా క్లబ్ అధ్యక్షులు యాగా శ్రీనివాసరావు, గరిణె జ్యోతి, ప్రధాన కార్యదర్శి ఐతా సుమంత్, జిల్లా ఆరోగ్యశ్రీ శిబిరాల ఇన్చార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, జిల్లా అమ్మకు గౌరవం ఇంచార్జ్ కందిబండ శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ నరసింహారావు, జిల్లా చైర్మన్ కొత్తా లక్ష్మణ్, జిల్లా కమ్యూనిటీ ఇంచార్జ్ కందిబండ వాసంతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్ష్మీ ప్రసన్న, సోమప్ప దేవాలయ చైర్మన్ చిత్తూరు సత్యనారాయణ, వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు గోళ్ళ సుధాకర్ తదితరులు

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

*గరిడేపల్లి, మార్చి 20, ప్రభాతవార్త*



:గ్రామాల్లో కనీస వసతుల కల్పన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. మండలంలోని కీత వారి గూడెం గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు 20 లక్షల తో నిర్మిస్తున్న సిసి రోడ్లకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా పాలనలో మండల అభివృద్ధికి కృషి జరుగుతుందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండేదని తెలిపారు. టిఆర్ఎస్ పాలనలో కనీసం రోడ్లపై ఉన్న గుంతలను కూడా పోల్చలేదని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మండల కేంద్రం నుంచి ప్రతి గ్రామానికి పిటి రోడ్లు గ్రామాల్లో సిసి రోడ్లు తోపాటు డ్రైనేజీ వ్యవస్థను నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సహకారంతో మండలంలో నిరంతరాయంగా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. త్వరలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామంజి గౌడ్, రాయినిగూడెం పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు షేక్ మునిషా చాంద్ మియా, బాల్దురి సందీప్, పాకాల రమేష్ నాయకులు కీతా సోమయ్య, పెండెం ముత్యాల గౌడ్, నర్సింగ్ వెంకటేశ్వర్లు, సాగి నరసింహారావు, బానోతు వెంకటేశ్వర్లు, బొల్లెపల్లి సైదులు, సాంబయ్య, వెంకన్న, అంజయ్య, సైదులు, కృష్ణమూర్తి, వెంకయ్య, గుండు సైదులు, వరికుప్పల శ్రీను, నర్సింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలోఅంతరాయం

*నేరేడుచర్ల మార్చి 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలందిర్శించర్ల 33 కెవిసబ్ స్టేషన్ , ముకుందాపురం 33కెవి సబ్ స్టేషన్ లో యార్డ్ లో పరమతులుచేపట్టనున్నందున ఈనెల 21న శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు, అంతేకాకుండా దిర్శించర్ల సబ్ స్టేషన్ లో ఎల్లాపురం 11కెవి ఫీడర్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని రైతులు పారిశ్రామికవేత్తలు వినియోగదారులు సహకరించాలని నేరేడుచర్ల ఇన్ చార్జి ట్రాన్స్కో ఏఇ పందిరి శ్రీనివాస్ గురువారం కోరారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



*నేరేడుచర్ల మార్చి 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానికపోస్ట్ ఆఫీస్ రోడ్ లో ఉన్న మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడుజిలకర రామస్వామి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు క్లబ్ మాజీ కార్యదర్శి దొండపాటి అప్పిరెడ్డి , ఎం జె ఎఫ్ కట్ట శ్రీనివాస్ రెడ్డి క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి చిత్రం విశ్వనాథం చిలక రాజు శ్రీను సురకారపు వెంకన్న మూలగుండ్ల వెంకట్ రెడ్డి ఉప్పాల లక్ష్మారెడ్డి దొండపాటి భిక్షా రెడ్డి ముస్లిం పెద్దలు ఖాదర్, ఎస్ కే యూసుఫ్ ఖాజావలి కాసిం సోహెల్ తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ సభకు భారీగా తరలిన శ్రేణులు



*చింతలపాలెం ( ప్రభాత వార్త) మార్చి 20 :*

బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల వేడుకల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభకు మండల కేంద్రము నుండి పార్టీ శ్రేణులు, నాయకులు భారీగా తరలి వెళ్ళారు.. ప్రత్యేక వాహనాల ద్వారా జై తెలంగాణ, జై కేసీఆర్, జై కేటీఆర్, జై జగదీశ్వర్ రెడ్డి అంటూ ప్రత్యేకంగా నినాదాలు పలుకుతూ తరిలారు.. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ యస్ పార్టీ అత్యధిక మెజారిటీతో రాష్ట్రంలో అధికారం చేపడుతుందని, ప్రస్తుత ప్రభుత్వం పాలనలో ప్రజలు విస్తుపోయారని మాట్లాడారు.. సభకు తరలిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, మాజి వైస్ ఎంపీపీ శ్రీనివాస రావు, నాయకులు మోర్తాల వెంకటరెడ్డి, మైబల్లి, గోవిందరెడ్డి , హనుమంతరావు, నరసింహారావు, తదితరులు ఉన్నారు..

## నేరస్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) మార్చి 20 :*

పలు కేసుల్లో నేర చరిత్ర కలిగిన వారు ఇక మీదట సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి అన్నారు..గురువారం మండలంలోని స్థానిక పోలీస్ ఠాణాలో పాత కేసులలో సంబంధం ఉన్న వివిధ గ్రామాలకు చెందిన 11 మంది వ్యక్తులను!!చింతలపాలెం తహసిల్దార్ వద్ద సత్ప్రవర్తన కొరకు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ అంతి రెడ్డి తెలిపారు. సత్ప్రవర్తన ఉత్తర్వులు ఎవరైనా ఉల్లంఘించిన ఎడల వారికి ఐదు లక్షల రూపాయల జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష విధించబడును అని,!!!బైండోవర్ కాలపరిమితి ఒక సంవత్సరం ఉంటుందని తెలిపారు..

# హుజూర్ నగర్ వార్త

## ఎస్ సి వర్గీకరణకు 3 దశాబ్దాల పోరాటం ఫలించింది

*నేరేడుచర్ల మార్చి 20 ప్రభాతవార్త*



శాసనసభలో ఎస్సి వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాది30 సంవత్సరాల ఉద్యమ ఫలిత ఫలించిందని నేరేడుచర్ల మండల ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ అన్నారు. ఎస్సి సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో చట్ట బద్ధత కల్పిస్తూ ఆమోదం పొందినందుకు హర్షం వ్యక్తం చేస్తూగురువారం మండలంలోని పెంచికలదిన్నెలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా మాట్లాడుతూ వర్గీకరణ బిల్లుకు సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం మిఠాయిలు పండ్లు పంపిణీ చేసి గ్రామంలో డప్పులతో ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమంలో ఉమ్మడి నేరేడుచర్ల మండల కళాకారుల అధ్యక్షులు దోరేపల్లి వెంకటేశ్వర్లు మండల ఎస్ సి సెల్ అధ్యక్షుడు ఊట్కూరి భార్గవ సైదులు బి ఎల్ ఓ నాగరాజు ఎడవల్లి రాములు గ్రామ ఎమ్మార్పీఎస్ శాఖ, ఉపాధ్యక్షుడు ఎడవల్లి నాగరాజు కార్యదర్శి ఒగ్గు సైదులు, పత్తేపురం గ్రామ అధ్యక్షుడు ఒగ్గు వీరబాబు సింగిల్ విండో వైస్ చైర్మన్ దుబాయ్ పిచ్చయ్య పసుపులేటి కృష్ణమూర్తి దూరపల్లి రవి పెద్దపంగా సురేష్ బాబు సైదులు చంద్రయ్య లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ బహిరంగ సభకు తరలి వెళ్లిన బి ఆర్ఎస్ వారియర్స్

*నేరేడుచర్ల మార్చి 20 ప్రభాతవార్త*



సూర్యాపేట లో గురువారం నిర్వహించిన కేటీఆర్ బహిరంగ సభకు నియోజక వర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ లంకెపల్లి నాగార్జున, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహా రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ తరలి వెళ్లారుకేటీఆర్ పర్యటనకు తరలి వెళ్లిన వారిలో హుజూర్ నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులు, తోట భిక్షం, నాగశేఖర్, తెలబాటి నరేష్, రేవూరి వీరస్వామి మంగళపల్లి సతీష్, ముళ్ళ గోపాలకృష్ణ, కదారి రవికుమార్, నందిపాటి సోమయ్య, పల్లె సుధాకర్, చెడపొంగు జోజి, చలికంటి కరుణాకర్, వంశీ, పెరుమాల్ల సతీష్, కనకరాజుల రాంబాబు, మాతంగి శీను, అనిల్, బీఆర్ఎస్ పార్టీ, అభిమానులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకం

*చింతలపాలెం ( ప్రభాత వార్త) మార్చి 20 :*



ఎన్నో ఏండ్ల ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపడం చరిత్రాత్మకం అని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు.. గురువారం అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.. దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అనడానికి ఈ ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ నిదర్శనం అని తెలిపారు..రాష్ట్రంలో అధికారం ఇస్తే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పింది. చెప్పిన ప్రకారమే ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంది అన్నారు.. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ జరగడం చాలా సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో మండ!!!లకాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చింతిరాల సురేందర్ , సీపీఐ జిల్లా నాయకులు ఉస్తెల నారాయణరెడ్డి మాట్లాడారు. ఈయొక్క కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ యువజన సంఘం తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం, ఒకే ఎన్నికపై ప్రజలకు అవగాహన కల్పించాలి

*ఆలేరు, మార్చి 20 ప్రభాత వార్త*



ఒకే దేశం ఒకే ఎన్నికపై ప్రజలకు అవగాహన కల్పించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఒకే దేశం ఒకే ఎన్నికపై మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. దేశ అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని అన్నారు. దేశం ఆర్థిక పురోగతి సాధించాలంటే దేశవ్యాప్తంగా ఒకటేసారి ఎన్నికలు జరగాలని తెలిపారు. పలుసార్లు ఎన్నికలు జరగడం వల్ల ప్రజాధనం దుర్వినియోగంతో పాటు సామాన్యులు ఆర్థిక భారంతో ఎన్నికల్లో పోటీ చేయలేకపోతున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ బోగ శ్రీనివాస్, ఒకే దేశం ఒకే ఎన్నిక మండల కన్వీనర్ బైరి మహేందర్, శేషత్వ అమరేందర్, తెరల శంకర్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తండా ప్రశాంత్, ఉపాధ్యక్షులు సుదగాని సురేష్, కంతి రవి మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు అర్చన, ములుగు రాజు, కటికే వెంకటేష్, బూత్ అధ్యక్షులు కాంద్రాజు శ్రీను, వడ్డేపల్లి కిషన్, గడ్డం సందీప్, వాసు, శ్యామల శ్రీకాంత్, గాజరాజుల శంకర్, గాజుల సారయ్య, గంధం కృష్ణమూర్తి, శ్రీకాంత్, కిషోర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ ను ఏర్పాటు చేయాలి

*తుర్కపల్లి ,మార్చి 20 ప్రభాతవార్త*



అండర్ డ్రైనేజ్ ను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ఉన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఏడవ వార్డులోని బీసీ కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో చాలా చోట్ల సీసీ రోడ్లు వేసి డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయకుండా పాలకులు, ప్రభుత్వ యంత్రాంగం కాలయాపన చేసిందని అన్నారు. సీసీ రోడ్ల వెంబడి నీరు ఇండ్లలోకి వచ్చి చేరుతుందని , ఇరుగుపొరుగు ఇండ్లు వాళ్ళు ప్రతినిత్యం గొడవ పడుతూ ఉండడం జరుగుతుందని, క్రిమి కీటకాలు దోమలు విపరీతంగా వచ్చి ఇండ్లలో చేరుతున్నాయని, చిన్నపిల్లలు ఆ నీటితో ఆడుకుంటున్నారని, వెంటనే అధికారులు ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన తుర్కపల్లి మండల కేంద్రంలోని అన్ని వీధులకు మోరీలు ఏర్పాటు చేసి పెద్ద డ్రైనేజీని కలిపి ఊరు చివరన పెద్ద గుంట ఏర్పాటు చేసి మోరీల వాటర్ ను ఆ గుంతలోకి పంపేంచే విధంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, గడ్డమీద నరసింహ, తూటి వెంకటేశం, బిచాల సంతోష్, కోట లక్ష్మయ్య, బర్ల కృష్ణ, కోట ప్రభాకర్ కాలనీవాసులు ఒగ్గు వెంకటేష్, కోట కనకరాజు, మంజుల, పోచమ్మ, బాలమణి, మధు, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

*మోటకొండూర్ మార్చి20 ప్రభాతవా ర్త*

నేటి నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపర్డెంట్ మిర్యాల దామోదర్ ,ఎంఈఓ రఘురాంరెడ్డి లు తెలిపారు పదవ తరగతి పరీక్షలలో మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు, మహాత్మ జ్యోతి బా పూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలలో చదివే విద్యార్థుల ప్రైవేటు విద్యార్థులతో కలిపి మొత్తం 205 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నట్లు తెలిపారు.

# ట్రెండీ ఫ్రేమ్స్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి వితరణ

యాదగిరిగుట్టలోని ప్రభుత్వ వసతి గృహంలోని పదవ తరగతి



విద్యార్థులకు ట్రెండీ ఫ్రేమ్స్ ఆధ్వర్యంలో గురువారం ఎగ్జామ్ ప్యాడ్లను(స్టేషనరీ) అందజేశారు. ఈ సందర్భంగా ట్రెండీ ఫ్రేమ్స్ ఓనర్ గుజ్జ నరేష్ మాట్లాడుతూ ... ప్రతిదినం చదువులో ఏదో కొత్తదాన్ని తెలుసుకోవడం అవసరమని, విద్యార్థులు అందరూ శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరం హాస్టల్ వార్డెన్ సోని మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలన్నారు, విద్యార్థులు చదువుతోపాటు సమాజంలోని అన్ని విషయాలను గమనిస్తూ ముందుకెళ్లినప్పుడే సమాజంలోని కొత్త విషయాలను తెలుసుకుంటారని తెలిపారు.

# మోంటెన్ బైక్ సైక్లింగ్ విజేతకు సన్మానం



*రాజపేట, మార్చి 20 ప్రభాతవార్త*

మోంటెన్ బైక్ సైక్లింగ్ విజేత భూక్య ప్రసాదును ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావులు గురువారం శాలువాతో సత్కరించి అభినందించారు. రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్యా ప్రసాద్ నాయక్ 9వ, తరగతి సిద్దిపేట ప్రభుత్వ పాఠశలలో చదువుతూ సిద్దిపేటలో హాస్టల్ ఉంటూ కేలో ఇండియా ఆకడామీలో శిక్షణ పొంది ఇటీవల జరగిన 9వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. అందులో టైమ్ ట్రాయల్ 6 కె. ఎం. సిల్వర్ మెడల్ మాస్ స్టార్ట్ 10 కిలోమీటర్లు గోల్డ్ మెడల్ సాధించాడు. మోంటెన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది ఈనెల 28 నుండి 31 వరకు జరుగు పోటీలకు తెలంగాణ నుండి ప్రాతినిథ్యం వహిస్తున్నారు హర్యానా లో పార్టిసిపెంట్ చేయబోతున్నాడు. జాతీయస్థాయిలో గెలిచి ఆలేరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందించారు. తన వంతు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ రాజపేట మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్య నాయక్ పుట్టే గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్ వినోద్ నాయక్ పాల్గొన్నారు.

# గర్భణి కి రాంజీ రక్తదానం

*. రాజాపేట, మార్చి 20 ప్రభాతవార్త*



రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మాడోత్ రాంజీ నాయక్ ప్రజా సేవలో మునిగిపోయారు. బుధవారం రాత్రి పుట్టగుడెం తండాకు చెందిన 9 నెలల గర్భిణి భూక్యా సరితకు పురిటి నొప్పులతో బాధపడుతుడగా తన భర్త భూక్యా నరేష్ ద్వారా తెలుసుకున్న రాంజీ నాయక్ చౌహాన్ డెలివరీ కోసం తన సొంత కారులో హుటాహుటిన గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. అపరేషన్ కి సరిపడా రక్తము లేదని వెంటనే రక్తం అందించి తల్లి బిడ్డను కాపాడుకోవాలని డాక్టర్ సూచన ఇవ్వగా గమనించిన రాంజీ నాయక్ ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అంతే కాకుండా పేషెంట్ కి ఆసుపత్రి ఖర్చులు కూడా అందించాడు. గ్రామంలోని ఎవరికి ఏ ఆపద వచ్చినా రాత్రి పగలు తేడా లేకుండా తన కారుని ఒక అంబులెన్స్ లాగా ఉపయోగిస్తూ ప్రజలకు రాంజీ నాయక్ సేవ చేస్తున్నాడని గ్రామస్తులు చెప్పారు. ఈ సందర్భంగా పుట్టగూడెం వాసులు రాంజీ నాయక్ ను అభినందిస్తూ కృతజ్ఞతలు చెప్పారు.

# 30ఏళ్ల కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



*ఆలేరు మార్చి 20 ప్రభాతవార్త*

30 ఏళ్ల కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొనం ప్రభాకర్, ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య చిత్రపటాలకు క్షి రాభిషేకం చెశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టీ ఆమోదించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టీ ఆమోదించడం చేయడం చారిత్రాత్మక నిర్ణయం మని ,అది కాంగ్రెస్ తోనే సాధ్యమైందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలొ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, ప్రధానకార్యదర్శి జాలపు వనజ రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దికొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, సుంకరి విక్రమ్, తుంగ కుమార్, దుసరి మురళి, గాజుల దశరథ, రేణుక పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



# మదర్ డైరీ, విజయ డైరీ రైతులను ఆదుకోవాలి

*రాజపేట, మార్చి 20 ప్రభాతవార్త*

రైతులకు రావలసిన పాల బిల్లులను మదర్ డైరీ, విజయ డైరీ వారు వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీజేవైఎం నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి కేటాయించిన నిధుల విషయాన్ని ప్రశ్నిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సీఎం సొంత నియోజకవర్గానికి ఆలేరు నియోజకవర్గానికి వెచ్చిస్తున్న నిధులపై కూడా ప్రశ్నించాలని హితవు పలికారు. పాడి రైతులకు ప్రకటించిన నాలుగు రూపాయల ప్రోత్సా న్ని కూడా అందించాలని ఈ విషయంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవచూపాలన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

*రాజాపేట, మార్చి 20 ప్రభాతవార్త*

రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన శాగ రాములు ఇటీవల మరణించగా ఈ విషయం తెలుసుకున్న తాజా మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.

# నేటి నుండి ఎస్ఎస్సి పరీక్షలు

*రాజాపేట, మార్చి 20 ప్రభాతవార్త*

ఎస్ఎస్సి 2024 25 వార్షిక పరీక్షలు ఈనెల 21వ, తేదీ శుక్రవారం నుండి ప్రారంభమవుతాయని రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ తెలిపారు. గురువారం ఆయన వివరాలు చెబుతూ మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని వివరించారు. రాజాపేట బాలుర పరీక్ష కేంద్రం లో 163 మంది పరీక్షలు రాస్తారని చీఫ్ సూపరిండెంట్ గా పారుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శశికుమార్, డిపార్ట్ మెంట్ ఆఫీసర్ గా దూదివేంకటాపురం ఎస్. విజయలక్ష్మీ ్ర, రెండవ సెంటర్ రాజాపేట బాలికల ఉన్నత పాఠశాలలో 170 మంది పరీక్షలు రాస్తున్నట్లు సి.ఎస్ గా మూడవ కేంద్రం రఘునాతపురం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం లో 96 మంది పరీక్ష రాస్తారని కె. మనోజ్ కుమార్, డి. ఓ. గా చల్లూరు వున్నత పాఠశాల బి. వసంత, రఘునాథ పురం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం లో సి. ఎస్. గా కుర్రారం హై స్కూల్ హెచ్. ఎం. జి. కోటి రెడ్డి, డి. ఓ. గా బొందుగుల జి. హెచ్. ఎం. జె. ప్రభాకర్ లు వ్యవహరిస్తున్నట్లు చందా రమేష్ చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణ0 లో పరీక్షలు మంచిగా రాయాలని మంచి ఫలితాలు సాధించాలని కోరారు.

# అంగన్వాడి గది మరమ్మత్తు కోసం ఆర్థిక సాయం

*రాజాపేట, మార్చి 20 ప్రభాతవార్త*

రాజపేట మండలం బేగంపేట గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ 2 లో తరగతి గది పెచ్చులూడి విద్యార్థులకు ఇబ్బందికరంగా మారడంతో స్థానిక సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్ గురువారం తరగతిగది మరమ్మత్తుల కోసం 5000 రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెల్లా పరమేష్ యువసేన సభ్యులు కొత్తపల్లి ప్రసాద్, పేట నగేష్, పల్ల పవన్, చిన్నం బాలస్వామి, తులసి, గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ కృతజ్ఞతలు చెప్పారు.

# మహిళా ఉపాధ్యక్షులుకు కు సన్మానం

*.ఆలేరు మార్చి 20 ప్రభాతవార్త*



ఆలేరు నగర పురపాలక సంఘం 7 వ వార్డు చెందిన పట్టణ మహిళ ఉపాధ్యక్షులు గా ఇటీవల రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు సునీత రావు, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. బుధవారం ఆలేరు ఇందిరమ్మ ఇల్లు మోడల్ అవగాహన సమావేశం కు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ ఉపాధ్యక్షులు రేణుకను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లొ ఏ ఎం సీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు వనజ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గ్యాదపాక దీప, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి మార్చి 20 ప్రభాతవార్త

.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ స్కీం కోసం దరఖాస్తులు చేసుకోవాలని సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు.గురువారం మండలంలోని మామిడాల గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అవగాహన కళాప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజీవ్ యువ వికాసం కింద అర్హులైన వారికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తుందని, ఎస్సీ. ఎస్టి. బిసి. మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఈ స్కీం కోసం ఆన్లైన్ ద్వారా మార్చి 17 తేదీ నుండి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన వారికి 60!! నుంచి 80!!శాతం సబ్సిడీ వర్తిస్తుందని, వేసవికాలంలో ఎండ తీవ్రత పైన పరిసరాల పరిశుభ్రత పైన ప్రజలకు కళారూపాల ద్వారా వివరించారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు.. ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరి పంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పది పరీక్షలు

తిరుమలగిరి మార్చి 20 ప్రభాతవార్త.



నేటినుండి ఏప్రిల్ 4 వరకు జరిగే పదవ తరగతి పరీక్షల కు విధులు నిర్వహించే ఇన్విజి లెటర్లకు మండల కేంద్రంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఐ. శాంతయ్య మాట్లాడుతూ తిరుమలగిరి మండలంలో 623 మంది విద్యార్థులు మూడు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. తిరుమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులు ఫాతిమా స్కూల్లో 198 మంది విద్యార్థులు కృష్ణవేణిలో 185 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్ కు సి ఎస్. దామేర శ్రీను, డిఓ.జి.శ్రవణ్ కుమార్, ఫాతిమా స్కూల్ సిఎస్ బత్తిని విష్ణుమూర్తి, డిఓ బురానోద్దీన్, కృష్ణవేణి పాఠశాల సిఎస్. ఎం.శ్రీనివాస్, డివో ఎల్లయ్య విధులు నిర్వహిస్తారని తెలిపారు.

## వెలిశాల లో చలివేంద్రం ప్రారంభం

తిరుమలగిరి మార్చి 20 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని వెలిశాల ఎక్స్ రోడ్ సమీపాన సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారము తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామపంచాయతీ ఎక్స్ రోడ్ యందు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది. ఎంపీడీవో లాజర్ తెలిపారు వేసవికాలం సమీపిస్తుండటంతో బాటసారిలకు ఎలాంటి ఇబ్బందులు తరతకుండా ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు ఇది అవకాశాన్ని పాఠశాలలు వినియోగించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రంలో మండల పంచాయతీ అధికారి ఏ. భీమ్ సింగ్ , మండల కార్యదర్శులు మరియు వెలిశాల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్స్ మూసివేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యా పేట



పదవ తరగతి పరీక్షలు నేటి నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నందున పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసినట్లు ఎస్సై నరసింహ తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్లు, క్యాలిక్యులేటర్లు నిషేధం అన్నారు. పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులు సమయానికి చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 500 మీటర్ల వరకు ప్రజలు ఒకే చోట ఉండవద్దన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. విద్యార్థులు ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు.

## కేటీఆర్ సభకు బయలుదేరిన టిఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి మార్చి 20 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అందులో భాగంగా గురువారం సూర్యాపేటలో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి సంబంధించి బిఆర్ఎస్ తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలం నుండి సూర్యాపేట బైక్ ర్యాలీకి బయలుదేరడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,జిల్లా నాయకులు దూపటి రవి,నరోత్తం రెడ్డి,పానుగంటి నరసింహ రెడ్డి,వేల్పుల లింగయ్య,బర్ల వెంకన్న,ఎర్ర శ్రీను,ఆకుల వీరయ్య,గొలుసుల మల్లయ్య,నాయిని మల్లయ్య, కందుకూరు బాబు,నాయిని ఉపేందర్,పొట్టి ఎల్లయ్య,కోటగిరి నరేష్,దయా యాదవ్,రమేష్,దేవా,రవి, నాగరాజు,అంజి,జాని తదితరులు పాల్గొన్నారు.

## చక్రయ్య కుటుంబానికి అండగా ఉంటాం

నూతనకల్.. మార్చి 20 ప్రభాత వార్త.



ఇటీవల హత్యకు గురైన మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంచు చక్రయ్య కుటుంబాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ గురువారం పరామర్శించి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలను అందజేసి అనంతరం మాట్లాడారు.చక్రయ్య కుటుంబాన్ని పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని నిందితులను అతి త్వరలో పట్టుకొనే విధంగా చర్యలు తీసుకుని నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుద సుదాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసులు అశోక్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న, ఇరుగు కిరణ్ కుమార్,కనకటి పల్ల వెంకన్న,మండల పార్టీ ఉపాధ్యక్షులు సైదులు గౌడ్,ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ చంద్రారెడ్డి,రామచంద్రరావు, వెంకన్న సాయి నగేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి తరలి వెళ్లిన నాయకులు

. నూతనకల్.. మార్చి 20 ప్రభాతవార్త.



.సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మండల కేంద్రం నుండి సూర్యాపేట జిల్లా కేంద్రానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు బైక్ ర్యాలీతో బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు ఏప్రిల్ 27న జరగనున్న కెసిఆర్ భారీ బహిరంగ సభకు దిశా నిర్దేశాన్ని అందించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల రావు,నాయకులు గాదుదుల రజిత లింగరాజు యాదవ్,కొచ్చర్ల బాబు, మొగుళ్ళ వెంకన్న సోమిరెడ్డి,బత్తుల విద్యాసాగర్,మూరగండ్ల సైదులు,బత్తుల విజయ్,రేసు వెంకటేశ్వర్లు,మహేశ్వరం మల్లికార్జున్,చక్రధర్,మహేష్, ఉప్పుల వీరు యాదవ్,యాదగిరి,కోటేష్, పాండు మల్లయ్య,అనిల్, సురేందర్,అశోక్,లింగయ్య, సుధాకర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణము పూర్తి చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



కేసారం2 వద్ద గల రెండుపడక గదుల గృహాలను ఏప్రిల్ రెండో వారం కల్లా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. గురువారం సూర్యాపేట కేసారం2 వద్ద గల డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. జరుగుతున్న పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కేసారం 2 లోగల 480 ఇండ్ల పనులను 20 రోజులలో పనులను పూర్తి చేసి ఏప్రిల్ రెండో వారంలో గృహప్రవేశాలు జరిగేలా అన్ని సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ అండ్ బి డి ఈ పవన్ కుమార్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బిల్లుల చట్టసభల ఆమోదం చారిత్రాత్మకం

. త్రిపురారం. ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో యి చ్చిన హామీల్లో భాగంగా కుల గణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు లను రాష్ట్ర చట్టసభల్లో ఆమోదించడం చారిత్రాత్మకమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ము డీ మాళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండల ప్రధాన కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీ రాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు దేశ చరిత్రలోనే కుల గణన చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణ ముందుందని, అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు మేరకు తీర్పు వచ్చిన ఏడు నెలల్లోనే ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేయడం హర్షణీయమన్నారు. పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, గోపగాని శ్రీనివాస్, రామచంద్రయ్య,వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, గట్టు యాదగిరి,, పద్మ,అంబటి సోమయ్య, అంబటి రాము, వీరయ్య, శీను, అమరేందర్ రెడ్డి, మారయ్య,ఉషా నాయక్ తదితరులున్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కొండమల్లేపల్లి,20మార్చి,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 సంవత్సరంలో పదవ తరతగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు స్థానిక కొండమల్లేపల్లి పట్టణంలోని జనప్రియ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళన కారక్రమం గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన గురువులను శాలువాలు, గిఫ్టులు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుతం వారు సమాజంలో చేస్తున్న సేవలు, తమతమ ఉద్యోగ, వ్యాపార విషయాలను ఒకరికొకరు తెలియపరుచుకున్నారు. నాడు తమకు గురువులు చేసిన విద్యాబోధన, క్రమశిక్షణతోనే తాము నేడు మంచి స్థితిలో ఉన్నామని గుర్తు చేసుకున్నారు. 15 సంవత్సరాల తరువాత అందరూ ఒకే స్టేజీపై కలుసుకోవడంతో వారు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు వనం చంద్రవ లతీఫ్, అనిల్, విజయ్, వెంకటేష్, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంక్షలు ఎత్తివేయాలి

*కొండమల్లేపల్లి,20మార్చి,ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి ప్రజా పోరాటాలకు ఉస్మానియా కేంద్రంగా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు హక్కులకోసంకాకుండా క్యాంపస్ వెలుపల జరిగే పోరాటాలకు వెన్నుదన్నుగా ఉస్మానియా నిలుస్తోందని ఎస్‌ఎఫ్ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కోకన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. కొండమల్లేపల్లి కేంద్రంలో శ్రీ క్రాంతి జూనియర్ , డిగ్రీ కళాశాలలో కమిటీని ఏర్పాటు చేసి మాట్లాడుతూ వందేమాతరం ఉధ్యమం మొదలుకొని తెలంగాణ ఉధ్యమం వరకు పోరాటాలకు కేంద్రం ఉస్మానియా విశ్వ విద్యాలయంఅని ,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం క్యాంపస్‌లో నినాదాలు, పోరాటాలు, ధర్నాలు ఉండకూడదని అప్రజాస్వామి, నియంతృత్వ సర్క్యులర్ జారీ చేయించారని విమర్శించారు. తక్షణమే ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటి డిమాండ్ చేస్తుందన్నారు. విద్యార్థుల సమస్యలు అనేకం ఉన్నాయని ,వీటిగురించి మాట్లాడకుండా గొంతునొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. ప్రజా పాలన పేరుతో నియంతృత్వ అమలు చేయడాన్ని వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆంధోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కళాశాల కమిటీ నాయకులు శివ, సన్నీ, అరవింద్, వేణు, మహేష్, అనిల్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సత్యంను సన్మానించిన నాయకులు

*మర్రిగూడ,20మార్చి,ప్రభాతవార్త:*

నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ, సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నెల్లికంటి సత్యంను గురువారం జిల్లా కార్యాలయంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలు, పూలదండలతో, బొకేలతో ఘనంగా సన్మానించారు. అదేవిదంగా పలువురు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికోసం ప్రథమ భూమిక పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కొల్లా వెంకట్‌రెడ్డి, నాయకులు సురేష్, మహేందర్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె రవికుమార్‌ను పరామర్శించిన గౌడసంఘం నాయకులు

*మర్రిగూడ,20మార్చి,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. గురువారం ఆయనను స్వగృహంలో గౌడసంఘం నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పరామర్శించి త్వరలో కోలుకోవాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం సంఘం ప్రధాన కార్యదర్శి బొడిగె బసవపున్నయ్య గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, కుక్కడపు ముత్యాలుగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, సురేష్‌గౌడ్, బోయపల్లి రాములుగౌడ్, ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు నాగరాజుగుప్తా, రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్ ఆలంపల్లి ఉదయ్‌కుమార్, తదితరులు పాల్గొని త్వరగా కోలుకుని ప్రజా సమస్యలపై పోరాడాలని కోరారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

### నేటి నుండి 163 బిఎన్ఎస్ఎస్(144) సెక్షన్ లు అమలు గుడిపల్లి ఎస్ఐ డి.నరసింహులు

*పెద్ద అడిశర్లపల్లి, మార్చి 20, ప్రభాతవార్త:*




మండల కేంద్రంలో ఈనెల 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్.ఎస్ ,144 సెక్షన్లు అమలులో ఉంటుందని గుడిపల్లి ఎస్ఐ డి. నరసింహులు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు కూడ గుంపులు గుంపులుగా ఉండరాదని సూచించారు, అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సమావేశాలు మైకులు, డి జేలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు, పరీక్ష సమయంలో మండల కేంద్రంలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు, పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు చేయకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు చేయనున్నట్లు తెలిపారు, పరీక్ష కేంద్రాల వద్ద నిఘాను నియమించినట్లు ఆయన తెలిపారు, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు,

## ధ్యానం విద్యార్థులకు సహాయపడే ఒక సాధారణ అభ్యాసం ఏఎస్పీ పి. మోనిక

*దేవరకొండ , మార్చి 20, ప్రభాతవార్త:*



విద్యార్థులు అనేక అంచనాలకు లోనయ్యే విద్యా ప్రపంచంలో ధ్యానం వారు ప్రశాంతంగా, దృష్టి కేంద్రీకరించడానికి సహాయపడుతూ, విద్యా విజయాన్ని పెంచుతూ , విద్యార్థుల అభ్యాస ప్రయాణాలలో ధ్యానం ముఖ్య పాత్ర పోషిస్తుందని ఏఎస్పి పి. మోనిక పేర్కొన్నారు. గురువారం ఉదయం పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పరీక్షల ఒత్తిడిలో ఉన్న విద్యార్థులకు ధ్యానం మెదడు ఆక్సిజన్ ప్రవాహాన్ని, రక్త ప్రసరణను మెరుగుపరచుతూ ఆందోళనను తగ్గిస్తుందన్నారు. మంచి ఆలోచనలతో పాటు శరీరాలను నిమగ్నం చేస్తూ తమ ప్రతిభను మెరుగు పరుస్తుందని తెలిపారు. ధ్యానం ఒత్తిడిని ఎదుర్కొని మానసిక ప్రశాంతతను అందిస్తుందన్నారు. ధ్యానం చేయడం ద్వారా విద్యార్థిని , విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో 1000 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నరసింహులు, ఎస్సైలు కోటేష్, సతీష్, కొండ మల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి, ఎంఈఓ మాతృనాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## ప్రజా భాగస్వామ్యంతో ఐక్య ఉద్యమాలు చేద్దాం

*. త్రిపురారం. ప్రభాతవార్త:*



గ్రామాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజా భాగస్వామ్యంతో ఐక్య ఉద్యమాలు చేద్దామని సిపిఐఎం మండల కార్యదర్శి దైద శీను అన్నారు. పార్టీ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండలం లోని పెద్దదేవులపల్లి గ్రామంలో అన్ని వార్డులలో క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు. గ్రామంలోని అనేక వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు వీధుల్లో ప్రవహిస్తుందని , అదేవిధంగా సరైన రహదారులు లేక దాహార్తితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పలువురు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రేషన్ కార్డులు లేక, అర్హులైన వారందరికీ పెన్షన్ అందక పలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలులు అలసత్వం వహిస్తుందని వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కొరకు అధికారులు త క్షణ స్పందించి పరిష్కరించాలని, లేదంటే ఆయా అధికారుల కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చందనబోయిన లక్ష్మయ్య, రామచంద్రు, అంజయ్య, సుధాకర్, శీను, నాగయ్య తదితరులున్నారు.

## కుందూరు లక్ష్మారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

*నిడమనూరు ప్రభాత వార్త*



20 సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామానికి చెందిన కుందూరు లక్ష్మారెడ్డి గత కొంతకాలంగా బాధపడుతూ అనారోగ్యంతో చనిపోయాడు గురువారం స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లబోతు భాస్కరరావు వారి స్వగృహానికి వెళ్లి లక్ష్మారెడ్డి పార్టీ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లక్ష్మారెడ్డి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి వెంట బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, బొల్లం రవి, వెంకటేశ్వర్లు, రాజు, శేఖర్, కృష్ణ ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు టెన్త్ పరీక్షలే కీలకం

### బావండ్లపల్లి చెన్నయ్య

*చింతపల్లి,20మార్చి,ప్రభాతవార్త:*

విద్యార్థుల భవిష్యత్తుకు టెన్త్ పరీక్షలే కీలకమని ,ప్రతి ఒక్కరూ కృషి పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కాన్షిరాం యువసేన వ్యవసాపక అధ్యక్షులు బావాండ్లపల్లి చెన్నయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మాతృశ్రీ హైస్కూల్లో ఆయన ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి తమ సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు విద్యఅవసరం ఎంతో ఉందని, పరీక్షల్లో నల్లగొండ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లాప్‌టాప్ అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజన్‌గౌడ్, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి అగ్నిగుండాలు

*మోత్కూర్ మార్చి 20 ప్రభాతవార్త*

శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం తెల్లవారుజామున అగ్నిగుండాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి 10 గంటలకు శేష వాహనంపై ఊరేగింపుగా బయలుదేరిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి,గ్రామ పురవీధుల గుండా బయలుదేరి కోలాటాలు, చిరుతభజనలు, వేసుకుంటూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడారు. పురవీధుల గుండా భక్తులు టెంకాయలు కొడుతూ మంగల హారతులు ఇస్తూ కట్న కానుకలు సమర్పించుకున్నారు. గురువారం తెల్లవారుజామున ఆలయ ప్రాంగణానికి శేషవానపై చేరుకున్న శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి పల్లకిలో ఎత్తుకొని పురోహితులు ప్రభతో ఉన్న వీరముష్టి వారు భక్తులు ఉత్కంఠంగా సాగిన అగ్నిగుండాలను దాటుకుంటూ ఆలయానికి స్వామి వారు చేరుకున్నారు. ఆలయానికి చేరుకునే ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గెలుపు ఉత్సవాన్ని ఖడ్గాలతో టెంకాయలతో



ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ చైర్మన్ గుండగొని రామచంద్ర గౌడ్,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి సౌకర్యం తీర్థ ప్రసాదాలను కల్పించారు భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీసుల భద్రతను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్ర గౌడ్ బుర్ర యాదయ్య ఉయ్యాల అంజయ్య బయ్యని రాజు బండారు వెంకటరెడ్డి దేవినేని అరవింద రాయుడు తదితరులు పాల్గొన్నారు

## మండల కాంగ్రెస్ కార్యవర్గాన్ని ప్రకటించిన సత్యనారాయ

*మోత్కూర్ మార్చి 20 ప్రభాతవార్త*



మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ గురువారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ప్రకటించారు ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి హాజరై ప్రసంగించారు.పార్టీని బలోపేతం చేయడానికి కార్యవర్గం కృషి చేయాలని ఆయన కోరారు. మండల ఉపాధ్యక్షుడిగా బండ విజయ రెడ్డి,పానుగుల రవి, ప్రధాన కార్యదర్శులుగా జినికల కనకయ్య, బుషిపాక రమేష్. కార్యదర్శులుగా బత్తిని శేఖర్, కప్ప వెంకన్న, కోశాధికారిగా తీగల నర్సిరెడ్డి, సహాయ కోశాధికారిగా కే ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులుగా సి ఎల్లయ్య, వల్లందాస్ వెంకన్న, మెరుగు నర్సిరెడ్డి,పసునూరి సత్తిరెడ్డి కి పైళ్ల సోమిరెడ్డి నియమాకపత్రాలు అందజేశారు

## గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్

*భువనగిరి మార్చి 20: ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి స్వయంగా చూస్తున్న పశుసంవర్ధక శాఖకే రాష్ట్ర బడ్జెట్లో మొండి చేయి చూపిందని గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు విమర్శించారు గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాట్లాడారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలి రాష్ట్ర బడ్జెటులో గొల్ల కురుమలను విస్మరించారని ఆరోపించారు. ప్రస్తుత 2025 26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ.3,04,965 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా ముఖ్యమంత్రి చేతిలో ఉన్న పశు సంవర్ధక శాఖకు బడ్జెట్లో కేవలం రూ.1,674 కోట్ల రూపాయలుప్రతిపాదించారన్నారు.ఈ శాఖకు 20232024లో రూ.2,035కోట్లు కేటాయించగా గత 20242025 సంవత్సరంలో రూ.65కోట్లు తగ్గించి రూ.1,97 0కోట్లుకేట ాయించారన్నారు.

## ఎమ్మెల్సీ సత్యం కు సన్మానం

*చౌటుప్పల్, మార్చి 20: ప్రభాతవార్త:*

ఎమ్మెల్సీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను చౌటుప్పల్ లోని సిపిఐ మండల కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి, గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా మిత్ర ధర్మాన్ని పాటించి ఎమ్మెల్సీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, ఎస్ ఏ రెహమాన్, కొండూరు వెంకటేష్, బత్తుల సుధాకర్, రొండి నరసింహ, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, బోయిని యాదయ్య, రోషణగారి అంజయ్య, కుంటి పాపయ్య, దాసరి కృష్ణ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రత్యేక పూజలు

*మోత్కూరు ,మార్చి 20 ప్రభాతవార్త :*



భక్తుల మొక్కులు తీర్చే శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు .అగ్నిగుండాల మహోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామేలుకు ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్ర గౌడ్ ,బుర్ర యాదయ్య, ఉయ్యాల అంజయ్య, బయ్యని రాజు, బండారు వెంకటరెడ్డి ,దేవినేని అరవింద రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గోపి ఆశయాలను సాధించాలి

*చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త:*



గోపి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎండి పాషా లు తెలిపారు. చౌటుప్పల్ మండలం పరిధిలోని జై కేసారం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి తిరందాసు గోపి 8వ వర్ధంతిని గురువారం సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి స్తూపానికి, చౌటుప్పల్ పార్టీ కార్యాలయంలో గోపి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధనే లక్ష ్యంగా ప్రతి కార్యకర్త సైనికుల వలే పని చేయాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక రంగాల కార్మికులను దండు కట్టి వారి సమస్యల పరిష్కారం కోసం పాలకుల మెడలు వంచి విజయం సాధించిన తిరందాసు గోపి లాంటి నాయకులు ఈ తరం యువతరానికి ఆదర్శమని కొనియాడారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు నిరాశను మిగిలించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరు క్రిష్టయ్య, మండల కార్యవర్గ సభ్యులు తడక మోహన్, గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, నాయకులు బోదాసు వెంకటేష్ , పల్లె మధు కృష్ణ దొడ్డి లింగస్వామి, మాడగొని మారయ్య, బోదాస్ నరేష్, పల్లె శివకుమార్, రాగిరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు. చౌటుప్పల్ లో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్ నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, బోయ యాదయ్య, భావనలపల్లి స్వామి, బాతరాజు దశరథ, తూర్పునూరు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డును వెంటనే పూర్తి చేయాలి

*బీబీనగర్, మార్చి 20, ప్రభాతవార్త:*



:మండలంలోని రాఘవాపురం ను ండి ఎర్రబెట్టు తండా వరకు 7.25 కి.మీ. పొడవు బిటి రోడ్డు పనులను 2023 మార్చి 23న ప్రారంభించి ఆరు నెలల్లో పూర్తి చేయాల్సిన రెండేళ్లయిన పూర్తి చేయకుండా అలసత్వాన్ని ప్రద ర్శిస్తున్న కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకొని వెంటనే బీటీ రోడ్డు పనులను పూర్తి చేయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పంచాయతీరాజ్ ఈఈ కు సిపిఎం బీబీనగర్ మండల కమిటీ తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద మంజూరైన ఇట్టి రోడ్డుకు మూడు కోట్ల 17 లక్షల 29 వేల రూపాయలు అంచనా వ్యయం నిర్ణయించారని అన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40!! నిధులు మంజూరు చేయాల్సి ఉన్నది తెలిపారు. పనులపై ఈఈ ని అడుగగా కాంట్రాక్టర్ నిర్ణిత సమయంలో బిల్లులు వచ్చినా, రాకపోయినా రోడ్డు పనులు పూర్తి చేయాలని చెప్పినట్లు తెలిపారు. నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ కు గతంలోనే నోటీసు ఇచ్చామని ఇప్పుడు మీ ఫిర్యాదుతో మరో నోటీసు ఇస్తామని, కాంట్రాక్టర్ మీద చర్యలు తీసుకుంటామని రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, ఆకుల రమేష్ లు పాల్గొన్నారు.

## ఇష్టంగా కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు

*అడ్డగూడూరు, మార్చి 20 ప్రభాతవార్త:*



విద్యార్థులంతా ఇష్టంగా కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చౌల్లారామారం జిల్లా పరిషత్ పాఠశాల పదో తరగతి 14మంది విద్యార్థులతోపాటు, మిగతా తరగతుల 37మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకుని గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తానని అన్నారు. మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, గ్రామస్తులు తోట నర్సిరెడ్డి, తలపాక శేఖర్, మందుల కిరణ్, తోట నవీన్ కుమార్, కమ్మంపాటి నరేందర్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

*బీబీనగర్, మార్చి ప్రభాతవార్త:*

నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎం ఏ ఓ గార్లపాటి సురేష్ రెడ్డి తెలిపారు. బీబీనగర్ మండల కేంద్రంలో నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 190 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. లిటిల్ బర్డ్స్ హైస్కూల్లో 169 విద్యార్థులు, మాంటోస్సరి హైస్కూల్లో 171 విద్యార్థులు, కిడ్స్ కింగ్డమ్ హైస్కూల్లో 190 మంది విద్యార్థులు, నాలుగు సెంటర్లలో కలిపి మొత్తం 720 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కిట్లు పంపిణీ

*ఆత్మకూరు(ఎం) మార్చి 20 ప్రభాతవార్త*

: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు దాచ రమేష్ (కళ్యాణి కిరాణం !! జనరల్ స్టోర్) తన వంతు సహాయంగా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్కేల్, పెన్ను, పెన్సిల్ తో కూడిన కిట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని, విద్యార్థులు అందరు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లి తండ్రిలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా భేరీ పూజ

## సకల దేవతా ఆహ్వాన ఉత్సవం

మేళ్లచెరువు మార్చి 20 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో 27వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా గురువారం భేరీ పూజ, సకల సమస్త దేవీ దేవతల ఆహ్వాన ఉత్సవం, తిరువీధి ఉత్సవం, మహా కుంభ ఆరాధన,అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణము,



సహస్రకమలార్చన, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు, వేద పండితుల మంత్రోచ్ఛరణముల మంగళవాయిద్యముల మేళతాళముల నడుమఅంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి,మునగాల రామమోహన్‌రావు అరుణ,జూపల్లి వినోద్‌రావు భార్గవి, కాచవరపు బాబూరావు నిర్మల, నందనముడి శ్రీనివాసరావు అనురాధ,ముడుంబై వెంకట కృష్ణమాచ రంగాచారులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు, పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి శిష్య బృందం, అనేక వేద పండితులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేడు లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం

బీబీనగర్, మార్చి 20ప్రభాతవార్త



:మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారి తిరుకళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి ఇందిరా నారాయణరెడ్డి, ఈవో నరేందర్ రెడ్డిలు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి ఎదుర్కోళ్ళు ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 22వ తేదీ శనివారం రాత్రి గజవాహన అంబారి సేవ, 23వ తేదీ ఆదివారం రాత్రి విమాన రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి తో పాటు ఆర్గనైజర్ చెరుకు అచ్చయ్య గౌడ్, కమిటీ సభ్యులు బాలరాజు గౌడ్,కునోజు లక్ష్మీనారాయణ, శంకరయ్య, నరసింహ్మ, సురేందర్, నాశ బోయిన ప్రసాద్ గండుబస్వయ్య పాల్గొన్నారు.

# పట్టణ సమగ్రాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త



పెరుగుతున్న పట్టణీకరణలో భాగంగా పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అందరి సహకారంతోఅందుకు అనుగుణమైన చర్యలు తీసుకొని పట్టణ సమగ్రాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని మి ర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్,డిఎస్పి కె.రాజశేఖర్‌రాజుతో కలిసి మాట్లాడారు. పట్టణంలోని బైపాస్ రహదారిపై ఏర్పాటు చేసిన ఫ్లైవంతెన కిందభాగంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా అత్యాధునిక సౌకర్యాలతో కూరగాయల, పండ్ల మార్కెట్‌ను ఏర్పాటు చేసేందుకుఅవసరమైన స్థలాన్ని తహశీల్దార్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్అలీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ పట్టణ ప్రధాన రహదారి సాగర్ రోడ్డు నుండి హనుమాన్‌పేట వరకు, హౌసింగ్‌బోర్డు నుండి హనుమాన్‌పేట వరకు వీధివ్యాపారులతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్న ప్రజల ఫిర్యాదు నేపధ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా మార్కెట్‌ఏర్పాటు ప్రతిపాదన ముందుకొచ్చిందన్నారు. ఫ్లైవంతెన కింద భాగంలో గల కొన్ని కాణాలలో జెసిబిలు మినీ ట్రాన్స్‌ఫోర్ట్ వాహనాలునిలిపేందుకు అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న పట్టణ జనాభా అనుగుణంగా విద్యుత్ వినియోగం పెరుగుతున్నందుననిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో తాను ప్రస్తావించగా దానిపై ప్రతిపక్షాలు తప్పుడుప్రచారం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తానని, ప్రతి అంశాన్ని రాజకీయంతో ముడిపెట్టి రాద్ధాంతం చేయడం ప్రతిపక్షాల పనిగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఒన్‌టౌన్ సిఐ మోతీరాం, ఎంపిడిఓ శేషగిరిశర్మ, ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

.భువనగిరి ,మార్చి 20 ప్రభాతవార్త :

నేటి నుంచి జరగబోవు పదవ తరగతి పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం మండల విద్యాధికారులు, పరీక్ష సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లు ,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టరు హనుమంతరావు జూమ్ మీటింగ్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో పదవ తరగతి పరీక్ష కు 8632 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నార న్నారు.50సెంటర్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకుగాను చీఫ్ సూపర్డెంట్లు 50 మంది, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 50 మంది, ఇన్విజిలేటర్స్ 576 మంది ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. . ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పదవ తరగతి పరీక్షలు నిర్వహించేలా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ మీటింగ్ లో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ రఘురాం రెడ్డి , వివిధ మండలాల విద్యాధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 20




గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారి నిర్లక్ష్యం ,అలాగే రోడ్లపై సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల విలువైన ప్రాణాలు పోతున్నట్లు చెప్పారు. రహదారులపై ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించిన పోలీస్ శాఖ సూచనల మేరకు ఆయా ప్రదేశాల లో ప్రమాదాలు జరగకుండా జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. మిషన్ ఆధార్ పేరున రహదారుల దగ్గరలో ఉన్న గ్రామాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ అవగాహన సమావేశాలకు సంబంధిత శాఖలందరూ హాజరుకావాలని కోరారు.జిల్లాలో అధికారులందరు టీమ్ వర్క్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలిపారు.మర్రిగూడ బై పాస్ పై ఓవర్ వద్ద రోడ్డు పనుల వల్ల ట్రాఫిక్ జామ్ అవుతున్నదని, ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉందని, అందువల్ల పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ జాతీయ రహదారుల సంస్థ ఇంజనీర్లు, పోలీసు అధికారులు, ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషిచేసిన పోలీస్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల సంస్థ అధికారులకు జిల్లా కలెక్టర్ ,ఎస్పీలు ప్రశంస పత్రాలను అందజేశారు.

# మళ్లీ కేసీఆర్ యే రావాలని ప్రజలు కోరుకుంటున్నారు



చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారంటీల హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను పట్టించుకోకపోవడంతో ప్రజలు కెసిఆర్ అమలు చేసిన పథకాలను గుర్తు చేసుకుంటూ మళ్ళీ కేసీఆర్ యే రావాలని కోరుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. సూర్యాపేటలో గురువారం నిర్వహించిన సభ కు కేటీఆర్ వెళుతుండగా చౌటుప్పల్ పట్టణంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు పెద్దింటి బుచ్చిరెడ్డి, కర్నాటి వెంకటేశం, రైతుబంధు మండలం మాజీ అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, రైతుబంధు మాజీ జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, నాయకులు అయోధ్య యాదవ్, మాధవరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి,మల్లేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, నరసింహ గౌడ్, వెంకట్ రెడ్డి, ఎండి హాతర్ పాషా, రమేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల పలువురి హర్షం

మిర్యాలగూడ. మార్చి 20 ప్రభాతవార్త:



మాదిగ హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా చేపడుతున్న ఉద్యమ కల సహకారం అయ్యే దిశలో భాగంగా రాష్ట్ర చట్టసభల్లో వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షనీయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశయ్య అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో గురువారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం విగ్రహాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లు ఏకగ్రీవ ఆమోదంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, చట్టసభ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంగరాల వెంకయ్య, నూకపంగ శ్రీనివాస్, వెంకటయ్య, కృష్ణయ్య, రాంబాబు, లక్ష్మణ్ కుమార్, లక్ష్మయ్య, ఆనంద్, గురుమూర్తి, నాగరాజు, ఉదయ్

## శ్రావణ్‌కుమార్‌కు నివాళులర్పించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 20 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించిన యువ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్ చిత్రపటానికి పూలమాలలువేసిగురువారం భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ అనుకోని రోడ్డు ప్రమాదంలో ఒక మంచి ఆదర్శ భావాలు ఉన్న యువ నాయకుడు పార్టీకి దూరంకావడం బాధాకరమన్నారు. కస్తాల శ్రావణ్ కుటుంబ సభ్యలను ఓదా ర్చి పార్టీ పరంగా సహాయ సహకారాలు అందిస్తానని ధైర్యం చెప్పి ఆయన ఇద్దరు పిల్లలకు చదువుల బాధ్యత తాను తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు,కోడి ఉపేందర్‌యాదవ్,కస్తాల దిల్,పల్లె క్రాంతి తదితర నాయకులు ఉన్నారు.

## నేటి నుంచే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 20 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలో 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్ల ఎంఈవో సైదానాయక్‌గురువారం తెలిపారు. పట్టణంలోని వివిఎం పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలతోపాటు శ్రీచైతన్యటెక్నో పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లుతెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో మొత్తం 630 మంది విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాయనున్నారని తెలిపారు. ఇందుకోసం ముగ్గరు ఛీఫ్ సూపరిండెంట్‌లు, ముగ్గురు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, 36 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల కోసం మంచినీటి సౌకర్యంతోపాటు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణ ంలో పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులు కావాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు.

## శ్రీచైతన్య టెక్నోస్కూల్ 10వ తరగతి పరీక్ష కేంద్రం రద్దు చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన 3 పరీక్ష కేంద్రాల్లో ఒకటైన శ్రీచైతన్య టెక్నో స్కూల్ పరీక్ష కేంద్రాన్ని రద్దు చేసి వేరే పాఠశాలకు పరీక్ష కేంద్రం ఇవ్వాలని ఓయు జెఏసి నేత సోమగాని నరేందర్‌గౌడ్



కోరారు. గురువారం 10వ తరగతిపరీక్ష కేంద్రం రద్దు కోరుతు ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందించి ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విద్యాహక్కుచట్టాన్ని ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు ఇస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై పూర్తిస్థాయి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో ఉన్న శ్రీచైతన్య పాఠశాల కార్యాలయంపై ఆదాయ పన్ను అధికారులు చేసిన దాడుల్లో లెక్కతేలని డబ్బులు దొరికాయని ఆరోపించారు. పారదర్శకత, నిబద్ధత లేని ఇలాంటి విద్యా సంస్థలకు పరీక్ష కేంద్రాలను ఇస్తే పరీక్ష పత్రాలు లీకయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.అధికారులు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలకు సెంటర్‌ను మార్చి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలమానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు దారా మనోహర్,వినియోగదారుల సంఘం డివిజన్ అధ్యక్షుడు పందిరి ఎల్లారెడ్డి,నాయకులు పిల్లుట్ల లింగయ్య,లింగంకృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు రాయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 20 ప్రభాతవార్త

నేటి నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాసి ఉత్తీర్ణులు కావాలని సిఐ జి.చరమందరాజు అన్నారు. గురువారంసిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేది వరకు జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా మానసికంగా, ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. సంబంధిత అధికారులు హుజూర్‌నగర్‌లో ఉన్న 3 సెంటర్లలో అన్ని ఏర్పాట్లు చేశారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఆయా సెంటర్లలో పోలీస్‌శాఖ ద్వారా పోలీస్ అధికారులను ఏరా ్పటు చేసినట్లు ఆయన తెలిపారు.

## సూర్యాపేటకు పెద్ద ఎత్తున తరలిన బిఆర్‌ఎస్ నాయకులు



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 20 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిఆర్‌ఎస్ పార్టీ సన్నాహక సమావేశానికి హుజూర్‌నగర్‌నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్బంగా మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, సీనియర్ నాయకులు కె.ఎల్.ఎన్.రెడ్డి, మండల ప్రధాన కార ్యదర్శి అబ్దుల్ నబీలు మాట్లాడుతూ ఏప్రిల్ 27న వరంగల్‌లో నిర్వహించే భారీ సిల్వర్ జూబ్లి బహిరంగసభ ఏర్పాట్లలో భాగంగా సూర్యాపేటలో జరుగుతున్న సమావేశానికి నాయకులు పెద్ద ఎత్తున తరలుతున్నట్లు వారు తెలిపారు. సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డితోపాటు మాజీ ఎంపి, జిల్లా పార్టీ అధ ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్‌తోపాటు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్,బొల్లం మల్లయ ్యయాదవ్,మాజీ జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్‌లతోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని సిల్వర్ జూబ్లి బహిరంగసభ జయ ప్రదం చేయడం విషయంతోపాటు పార్టీ అభివృద్ధి విషయమై చర్చిస్తారని తెలిపారు. ఈ సభకు తరలివెళ్లిన వారిలో మాజీ సర్పంచ్‌లు పల్లె నాగిరెడ్డి,గుజ్జు ల సుజాత అంజిరెడ్డి,కీతా జయమ్మ ధనమూర్తి,అద్దంకి సైదేశ్వరరావు,రెక్కల శంభిరెడ్డి,కామిశెట్టి వెంకటేశ్వర్లు, సారెడ్డి భాస్కర్‌రెడ్డి,నందిరెడ్డి సైదిరెడ్డి,మునీర్,వీరమ ల్ల సుందరయ్య, ములకలపల్లి రాంబాబు,రేకా నాగేశ్వరరావు,ముక్కెర్ల మట్టయ ్య,తోట భిక్షం,సాముల బ్రహ్మారెడ్డి, అంజి,రవీందర్, వెంకటేశ్వర్లు,నాగరాజు, శ్రీనివాసరెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొనా న్నరు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 20 ప్రభాతవార్త



ఆర్థిక ఇబ ్బందులు తాళలేక ఒక వ్యక్తి గురువారం తెల్లవారు జామున మృతి చెందినట్లు ఎస్ఐ జి.ముత్తయ ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పీర్లకొట్టం బజార్‌కు చెందిన నిమిషకవి సుబ్బారావు(45) పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తుంటాడని ఈ మధ్యకాలంలో వ్యాపారంలో నష్టాలు రా వడంతో అప్పుల బాధ తాళలేక తెల్లవారుజామున 1.30ని.ల సమయంలో తన ఇంటి డాబాకు ఉన్న వెలివేషన్‌కు చున్నీతో ఉరివేసుకుని మృతి చెందినట్లు భార్య నిమిషకవి ఉమామహేశ్వరి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలి

మర్రిగూడ,20మార్చి,ప్రభాతవార్త:

గౌడుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియజేయునున్నట్లు కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్,గౌడ సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ చెరకు లింగంగౌడ్ తెలిపారు. .గౌడ్‌ల సంక్షేమంలో బడ్జెట్‌లో 100కోట్లు, ఎక్స్‌గ్రేషియా 10లక్షలు ,నీరా కేంద్రాలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని,గీత కార్మికులకు సేఫ్టీ మోకులు,వృత్తి దారులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్న సమస్యలపై ఈవేదిక తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు ు తెలిపారు. ప్రతి గ్రామంనుంచి గౌడ కులస్తులు చలో వరంగల్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి



మునగాల మార్చి 20 ప్రభాతవార్త

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఎంఈఓ పిడతల.వెంకటేశ్వర్లు అన్నారు.తాడువాయి తండలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగాలంటే విద్యా బోధనలో మార్పు రావాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. హాజరు పట్టీలను పరిశీలించారు .విద్యార్థులు చదువుతున్న తీరును ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. వారు రాస్తున్న నోటు పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నెమ్మాది.ఉపేందర్ అమరగాని. సరిత పాల్గొన్నారు

## ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి



నడిగూడెం, మార్చి 20, ప్రభాతవార్త:

మండల కేంద్రం లోని ఎస్వి ఆర్ టెక్నో స్కూల్ 6 వార్షికోత్సవం గురువారం జరిగింది. ఎస్ఐ అజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ...విద్యార్థులు పాఠశాల స్థాయి లోని జీవిత లక్ష్యాని ఎంచుకొని ఆ దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ ఉపేందర్ మాట్లాడుతూ... పాఠశాల లో విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం పాఠలు బోదిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు మంచి పునాదులు వేస్తున్నామని అన్నారు.మా పాఠశాల దినదినాభివృద్ధికి సహాకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మీ సహకరం ఎప్పుడు ఇలానే ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

నడిగూడెం, మార్చి 20, ప్రభాతవార్త:

ఇంటర్ వార్షిక పరీక్షలు గురువారంతో ముగిశాయి. నడిగూడెంలో రెండు పరీక్షా కేంద్రాల్లో రెగ్యులర్ కోర్సులకు సంబంధించి పరీక్షలు ముగిశాయి. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మార్చి 5న పరీక్షలు ప్రారంభమయ్యా యి. వృత్తి విద్యా కోర్సుల పరీక్షలు శనివారంతో ముగుస్తాయి. పరీక్షలు పూర్తి కావడంతో విద్యార్థులు సంతోషంగా ఇంటి ముఖం పట్టారు. టాటా బై బై చెప్పుకున్నారు. జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ రెండవ వారంలో ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది.



## ఉపాధి హామీ నిధులతో గ్రామాలు అభివృద్ధి

మేళ్లచెరువు మార్చి 20 ప్రభాతవార్త

మండలంలోని వేపలమాదారం గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులను, నర్సరీలను, హరితహారం మొక్కలను, పల్లె ప్రకృతి వనములను, మంచినీటి పథకములను ఎంపిడివో ఖాజా అజ ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులను స క్రమంగా సద్వినియోగం చేయాలని, ఉపాధి నిధులతో గ్రామాలు, వ్యవసాయ భూములు, నిరుపేద కూలీల కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్య క్రమాల్లో కార్యదర్శి పందిళ్లపల్లి